AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
శుక్రవారం 2, మే 2025 | సంపుటి : 15 సంచిక : 187 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

## సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

పేజీ 2



## కులగణనను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

పేజీ 2



# మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి..

## కేంద్రానికి రేవంత్ సూచన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశవ్యాప్తంగా జనగణననతో పాటు కులగణన చేస్తామంటూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

కులగణన నిర్ణయం విషయంలో రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు.

కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని.. రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. కుల గణన దేశాన్ని జిరాక్స్ తీసినట్లు అవుతుందన్నారు. జిరాక్స్ తీస్తే రోగం ఏంటి? ఏ మందు వేయాలి అని తెలుస్తుందని తెలిపారు.



## నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

### బిసి బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలవనున్నారు. ఏప్రిల్ 8వ తేదీన బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కాంగ్రెస్ బీసీ నేతలు ధన్యవాదాలు తెలపనున్నారు. ఉదయం రాజ్ భవన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు- మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, కేశవరావు ,మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, దండే విఠల్, విజయశాంతి, నారాయణ, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వాకటి శ్రీహరి, మక్కన సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.

## భూభారతిపై విస్తృత అవగాహన

### పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

### కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక



పేజీ 2



## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

పేజీ 2


## రాహుల్ గాంధీ ముందు చూపున్న నేత

- కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది
- మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం..



పేజీ 2



## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

- వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- హాజరైన చిత్రరంగ ప్రముఖులు

భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు.

# కులగణనను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

## తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే

## ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు‘ అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

## కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

# ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

## వచ్చే మార్చినాటికి పెండింగ్

## ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది

## సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే

## గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం

## మేడే ఉత్సవాల్లో

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళు ళ.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

## వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ

## హాజరైన చిత్రరంగ ప్రముఖులు

**ముంబయి, అక్షిత ప్రతినిధి :**





భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# రాహుల్ గాంధీ ముందు చూపున్న నేత

## కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది

## మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు..

# అలరించిన కస్తూరి ప్రభాకర్ సన్మానం

## ఉపాధ్యాయులను పొగిడిన గోరేటి

**మిర్యాలగూడ, మే 1 అక్షిత ప్రతినిధి :**



కవి ,రచయిత ,తెలంగాణ ఉద్యమకారుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మిర్యాలగూడకు చెందిన కస్తూరి ప్రభాకర్ ఉపాధ్యాయ విరమణ సందర్భంగా నిర్వహించిన విద్యా సామాజిక సాహిత్య సదస్సులో ఆయన రచించిన మట్టికాళ్ల ముట్టడి, మధనం, ప్రభాకర చలనం పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రజావాగ్గేయకారుడు గోరేటి వెంకన్న విద్యా, ఉపాధ్యాయులు వారి గొప్పతనాన్ని వివరిస్తూ చేసిన ప్రసంగం, ఆటపాటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ , ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, దేశపతి శ్రీనివాస్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం, బిసి కమిషన్ మాజీ సభ్యుడు జూలూరి గౌరీ శంకర్, మాట్లాడుతూ ప్రభాకర్ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఆయన ఉద్యోగ విరమణ పొందినప్పటికీ విశ్రాంత జీవితంలో సమాజానికి అనేక రకాలుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు చేత నిర్వహించిన చిత్రకళా ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సిం, మాజీ జెడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, మానవ హక్కుల వేదిక నాయకుడు పి.సుబ్బారావు, భువనగిరి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, సాహితీవేత్తలు ఉప్పల పద్మ, పెరుమాళ్ళ ఆనంద్ ,సాగర్ల సత్తయ్య, పందుల సైదులు, నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్మిక ఐక్య ఉద్యమాలే మేడే కు స్ఫూర్తి



**వరంగల్,అక్షిత బ్యూరో:**

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా దేశాయిపేట లోని సీకేఎం కళాశాల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ వ్యవస్థాపకులు మేకల కరుణాకర్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ సిపిఎం కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి ఎం డి బషీర్ స్థానిక నాయకులు గండి అగస్టిన్ వేల్పుల దయాకర్, కాలువల చంద్రమౌళి, ఎండీ మక్బూల్ కమ్యూనిస్టు పార్టీల నేతలు కార్మిక నాయకులు పాల్గొని మాట్లాడుతూ పనిగంటలను 12 నుండి 8 గంటలకు తగ్గించాలని 1942 నవంబరు 27న ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో అంబేద్కర్ తొలిసారిగా ప్రతిపాదించారు. 1945 నవంబరు 27, 28 తేదీల్లో జరిగిన ఏడో సదస్సు కర్మాగారాల్లో వారానికి 48 గంటల పని విధానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి.కార్మికుల కోసం అంబేద్కర్ తెచ్చిన చట్టాలు పనిగంటలు ఎనిమిదికి తగ్గింపు,లింగభేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం,వేతన చెల్లింపు చట్టం,కనీస వేతనాల చట్టం,ఉద్యోగుల వేతన సవరణ చట్టం,భారత కర్మాగారాల చట్టం,భారత కార్మిక సంఘ చట్టం,కార్మికుల పరిహార చట్టం,కార్మికుల రక్షణ చట్టం,ప్రసూతి ప్రయోజనాల చట్టం,కార్మిక రాజ్య బీమా(ఈఎస్ఐ) చట్టం,మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం,బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి, బోనస్ చట్టం,మహిళా కార్మికుల సంక్షేమ నిధి,బొగ్గు గనుల్లో భూగర్భ పనుల్లో మహిళల నియామకంపై నిషేధం పునరుద్ధరణ,వేతనంతో కూడిన సెలవులు,సామాజిక భద్రత వంటి అనేక మార్పులు కార్మిక దినోత్సవం సందర్భంగా గుర్తుచేడుకువాలన్నారు.కార్యక్రమం లో పెరుమాండ్ల దయాకర్,రామనాథం,సాత్విక్ భరద్వాజ్, వివిధ సంఘాల నేతలు,కార్మికులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

### కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



**వరంగల్,అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ముఖ్యతిది గా విచ్చేసి మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐ,ఎన్,టీ,యూ,సీ అధ్యక్షుడు పాశం రవి యాదవ్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచం మైదాన్ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి నూతనంగా సంఘంలో చేరిన కార్మికులకు కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్మికుల హక్కుల కోసం తమ సమస్యల సాధన కోసం పోరాడేందుకు ఐఎన్టియుసి ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా నూతనంగా చేరిన కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి కార్మికులందరూ తమ హక్కులు సాధించుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గురువారం గ్రేటర్ వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల నుండి కార్మికులు చేరినారు. వారిలో అనిల్,నవీన్,రాకేష్,ప్రీతం, అనిల్,చేరగా కార్యక్రమంలో ఐ,ఎన్,టీ ,యూ,సీ నాయకులు రమేష్,కొమురయ్య, సమ్మయ్య, ఆరోగ్యం, గౌతమ్ కుమార్, ప్రమిల, సునీత,వనిత,సమ్మక్క, స్వరూప,కొమురమ్మ,రాధమ్మ, %ు% ప్రభాకర్, కొట్టి, గణేష్ సమ్మయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గీతం పరిశోధక విద్యార్థి సంతోష్ కుమార్‌కు డాక్టరేట్..

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లోని ఈఈసీఈ విభాగం పరిశోధక విద్యార్థి బి.సంతోష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వైర్ లెస్ సెన్సార్ నెట్వవర్క్ లలో నెట్ వర్క్ జీవితకాల మెరుగుదల కోసం సింక్ రీపొజిషనింగ్ టెక్నిక్ ని ఉపయోగించి తప్పు నోడ్ ల గుర్తింపు'పై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని





సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ ప్రొఫెసర్ పి.త్రినాథరావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ సంతోష్ పరిశోధన డబ్ల్యూ ఎస్ ఎన్. లలో శక్తి సామర్థ్యం, తప్పు గుర్తింపు. నెట్ వర్క్ దీర్ఘాయువు వంటి కీలక సవాళ్లను పరిష్కరించేందుకు దోహదపడుతోందని తెలిపారు. ఈ అధ్యయనం అధునాతన ఆప్టిమైజేషన్ పద్ధతులను ప్రతిపాదిస్తుందన్నారు. క్లస్టర్ బేస్డ్ ఆప్టిమల్ సింక్ రీపొజిషనింగ్ పద్ధతి, ఇంప్రూవ్డ్ గ్లోవార్మ్ స్వార్మ్ ఆప్టిమైజేషన్ ఎస్ పొజిషన్ సెర్చ్, ఎంపరర్ పెంగ్విన్ ఆప్టిమైజేషన్ ద్వారా మెరుగైన ఫ్లవర్ పరాగసంపర్కం చెందుతా యన్నారు. ఇవి లోపభూయిష్ట నోడ్ లను తెలివిగా గుర్తించడం, పునరుద్ధరించడం చేస్తాయని తెలిపారు. ఈ పద్ధతులు సమిష్టిగా శక్తి వినియోగాన్ని మెరుగుపరుస్తాయని, జాప్యం, ప్యాకెట్ నష్టాన్ని తగ్గించడంతో పాటు మొత్తం నెట్ వర్క్ పనితీరును మెరుగుపరుస్తాయని వివరించారు. ఎన్ఎస్-2 ఉపయోగించి అనుకరించిన ఈ ఫలితాలు, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తు ప్రతిస్పందన, ఆరోగ్య సంరక్షణ, నిఘా, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ)లో అనువర్తనాలతో ప్యాకెట్ డెలివరీ, తప్పు-సహనం, నెట్ వర్క్ జీవితకాలంలో గణనీయమైన మెరుగుదలను ప్రదర్శిస్తాయని తెలియజేశారు. డాక్టర్ సంతోష్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాప్రస్థానంలో పని చేస్ కార్మికులుకు సన్మానం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కార్మికుల దినోత్సవం సందర్భంగా రాయదుర్గం లోని వైకుంఠ మహా ప్రస్థానం లో పనిచేసేవారందరికీ శాలువాతో సత్కరించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్మికులు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహా ప్రస్థానంలో పనిచేసేవారందరికీ బహుమతులను మరియు స్వీట్ బాక్స్ లను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ "ప్రతి మనిషి ఆఖరి మజిలీ చావు, అట్టి ఆఖరి గమ్యంలో మీరంతా అందించే సేవలు ఆదర్శప్రాయం అని, అతి ముఖ్యంగా కరోనా సమయం లో మహా ప్రస్థానం సిబ్బంది అందించిన సేవలను ఎప్పటికి మర్చిపోలేమనీ కొనియాడారు. ఒక మనిషి చనిపోతే సొంత కుటుంబికులే రాలేని రోజుల్లో మీరే అన్ని అయ్యి అంత్యక్రియలు చేయడం ఎంతో ఆదర్శం. మీరు అందించే సేవలకు మేము మా తృప్తి కొరకు అందిస్తున్న ఈ చిన్న కానుక".భవిష్యత్తులో ఏవరికి ఏ అవసరం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాప్రస్థానం మేనేజర్ రాజ్ కుమార్, మహా ప్రస్థానం సిబ్బంది మరియు నాయకులు అంజమ్మ, దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన, క్రీడాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను గురువారం జిల్లా కేంద్రంలోని ఓ సిటీ స్టేడియంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమకు నచ్చిన క్రీడా అంశాన్ని ఎంపిక చేసుకొని అందులో రాణించాలన్నారు. మే 1 నుండి జూన్ 6 వరకు జరిగే వివిధ క్రీడా అంశాల్లో కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పర్యవేక్ష ణలో మెలకువలు నేర్చుకొని ఆటలో రాణించాలన్నారు. అనంతరం శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్‌సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్,ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పరంజ్యోతి , జెఎన్టియు స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంజీవ్ , క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొన్నారు.

# కార్మికులకు అండ ఐ ఎన్ టి యు సి జెండా



### ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కు కదం తొక్కిన ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘాలు

### వందలాది మందితో కోదాడ పట్టణంలో ఐ ఎన్ టి యు సి జెండాలతో భారీ ర్యాలీ

### ఐ ఎన్ టి యు సి కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు పార సీతయ్య ఆధ్వర్యంలో

### ఘనంగా మేడే

కోదాడ అక్షిత ప్రతినిధి

కార్మికులకు అండ ఐ ఎన్ టి యు సి జండా అని ఆ సంఘం కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు.గురువారం కోదాడ పట్టణంలో వందలాదిమంది కార్మికులతో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన భారీ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం పని గంటలు శ్రమకు తగిన వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం ఐ ఎన్ టి యు సి కృషితో అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని కార్మికులు ఐక్యంగా ఉండి ఐఎన్ టియు సి నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో కోదాడ డివిజన్లో లో ఐ ఎన్ టి యు సి అనుబంద కార్మిక యూనియన్లకు కార్యాలయ భవనాలతో పాటు, సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామన్నారు. కాగా పట్టణంలో ఐ ఎన్ టి యు సి జండాలతో వందలాది మంది కార్మికులతో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు ఈదుల కృష్ణయ్య లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు , పాలూరి సత్యనారాయణ సైదా నాయక్, పంది తిరుపయ్య ఐఎన్టియూసీ నాయకులు శ్రీను, వెంకట్రావు గుండెల సూరి అలీ కర్రి సుబ్బారావు మిల్లు డ్రైవర్ లు, పెయింటర్లు, బైక్ మెకానిక్ లు , గుమస్తా లు తదితరులు పాల్గొన్నారు.



## రాయపూడి నాగేశ్వరరావు ఉదయలక్ష్మి జ్ఞాపకార్థం మేడే కార్మికులకు అన్నప్రసాదం



**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఆర్యవైశ్య నాయకులు రాయపూడి వెంకట నారాయణ తన తల్లిదండ్రులు రాయపూడి నాగేశ్వరరావు ఉదయలక్ష్మిల జ్ఞాపకార్థం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు ,ఆశా వర్కర్లకు మే డే ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు హాజరై ఇలాంటి కార్యక్రమాలకు సేవ చేస్తున్న రాయపూడి వెంకటనారాయణ ను వాసవి క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి చల్లా విజయ శేఖర్, డిపిఓ బండారు శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, యాతాకుల మధు, పలువురు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ద్వారా రిక్షా కార్మికులకు రేషన్ పంపిణీ

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో 15 మంది రిక్షా కార్మికులకు రేషన్ సరుకులు మరియు కూరగాయల పంపిణీ కార్యక్రమం నేరేడుచర్లలో నిర్వహించబడింది.మే 1వ తేదీ అనేది ప్రపంచవ్యాప్తంగా కార్మికుల కష్టాన్ని గుర్తించే, వారి హక్కులు, సంక్షేమం గురించి చర్చించే ప్రత్యేక దినం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కార్మికుల దైనందిన జీవితంలో కొంత భరోసా కలిగించే లక్ష్యంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "కార్మికులు సమాజ నిర్మాణానికి కీలక శక్తి. వారు మెరుగైన జీవితం గడపాలన్న దృష్టితో చిన్న సహాయాన్ని అందించేందుకు లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి, పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్ పాల్గొన్నారు.క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, నీలా శీను, శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, బసవ కోటేశ్వరరావు, లాయర్ విశ్వనాథం, సరికొప్పుల నాగేశ్వరరావు, నాగార్జున, బుద్ధారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

## సైకిల్ యాత్ర యువతకు సైకిళ్ల పంపిణి..

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగినబి ఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ కు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సారథ్యంలో కొనసాగిన సైకిల్ యాత్ర విజయవంతగా ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన యాత్రలో వెన్న రవితేజ రెడ్డి సహకారంతో ఉపయోగించిన సైకిళ్లను యాత్రలో పాల్గొన్న యువకులకు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా గురువారంక్యాంపుకార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాత్రలోపాల్గొన్న యువకులతో పాటు వారికి సహకారం అందించిన వెన్న రవితేజ రెడ్డి, గాలి సాయి, చల్లా లక్ష్మీకాంత్ లను మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అభినందించారు.

## మిర్యాలగూడ తహసిల్దారుగా సంతోష్ కిరణ్

**మిర్యాలగూడ, మే 1 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ తాసిల్దారుగా సంతోష్ కిరణ్ నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ తాసిల్దారుగా పనిచేసిన హరిబాబు ఇటీవల నల్గొండకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో దేవరకొండలో పనిచేస్తున్న సంతోష్ కిరణ్ ను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం

**అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళ్ళుంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు. అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు.**

ఆ విద్యార్థులలో ఎక్కువమంది ''యూదు వ్యతిరేకత''ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు. అయితే ఈ ''యూదు వ్యతిరేకత'' అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు ''యూదు వ్యతిరేకత''గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు. టఫ్ట్స్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్స్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు.

ఇంతకూ ''యూదు వ్యతిరేకత''ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది. కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన ''ఆక్రమణ వలసవాదాన్ని'' గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్ లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. ''యూదు వ్యతిరేకత'' వేరు. ''యూదు జాత్యహంకార విస్తరణవాదం'' వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్లు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద–వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ– దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా ''అమెరికా వ్యతిరేకులతో'' చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా? 1960–70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు? సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా సామ్రాజ్యవాదం ఉండేదో, ఇప్పుడూ అంతే నిర్దాక్షిణ్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బలహీన పడిన సామ్రాజ్యవాదం ఆ తర్వాత కాలంలో కోలుకుని మళ్ళీ పుంజుకుంది. వియత్నాం యుద్ధంలో అమెరికా ఓడిపోయినా, సామ్రాజ్యవాదం మొత్తంగా చూసినప్పుడు తన బలాన్ని కూడగట్టుకోగలిగింది. ఒక పక్క సోవియట్ యూనియన్ నుండి సామ్రాజ్యవాదానికి తీవ్రమైన సవాలు ఎదురౌతూనే వుండేది. అయినా, ఆ సవాలును తాను తట్టుకోగలను అన్న ధీమా సంపాదించుకుంది సామ్రాజ్యవాదం. అప్పటి వైరుధ్యాలను తాను ఎదుర్కొని తనకు అనుగుణంగా మలుచుకోగలదన్న ధీమా అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఉండేదని పాల్ బేరన్, పాల్ ఎం స్వీజీ, హెర్బర్ట్ మార్క్స్ వంటి మార్క్సిస్టు మేధావులు భావించారు. అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం, దానితోబాటు మొత్తం సామ్రాజ్యవాద శిబిరం ఒక సంక్షోభంలో పూర్తిగా దిగబడిపోయివుంది. ఈ పరిస్థితుల్లో తనకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా, వారందరినీ ఎలాగైనా వదిలించుకోవాలనే యావ ఈ సంక్షోభ కారణంగానే సామ్రాజ్యవాదానికి పట్టుకుంది. ఆ వ్యతిరేకత యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఉండే మేధావుల నుంచే భావాల రూపంలో వచ్చినా, దానిని సైతం సహించే పరిస్థితి సామ్రాజ్యవాదానికి లేదు. వారందరినీ వదిలించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది.




# ఏరియా ఆస్పత్రి తనిఖీ

**మిర్యాలగూడ, మే 1 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ గురువారం ఉదయం 11గంటలకు ఆకస్మిక తనిఖీ చేశారు. సుమారు 30 నిమిషాల పాటు ఆసుపత్రిలోని ఆయా వార్డులు పరిశీలించారు. దీంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో పని చేస్తున్న ప్రభుత్వ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రికి పరుగులు తీశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ కు వెళ్లగా అక్కడ సూపరింటెండెంట్, అదేవిధంగా రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ కూడా లేకపోవడంతో



అసహనం వ్యక్తం చేశారు.

### డాక్టర్ల, సిబ్బంది హాజరు రిజిస్టర్లు సబ్ కలెక్టర్ పరిశీలించారు.

ముందస్తు సమాచారం లేకుండా విధులకు హాజరు కాని డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు నివేదించారు. అదేవిధంగా సమయపాలన చేయడం లేదని ముందస్తు అనుమతి లేకుండా ఆసుపత్రికి రావడం లేదని, బయో మెట్రిక్ విధానంలో హాజరు పద్ధతి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ను నివేదించినట్టు తెలిపారు. పేషెంట్ వార్డుకు వెళ్లి రోగులతో మాట్లాడి మౌలిక సదుపాయాలు, ఆసుపత్రిలో వసతులు, వైద్య సేవలపై సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లు, విధులకు గైర్హాజరు అయిన 8 మంది సిబ్బంది పై జిల్లా కలెక్టర్, నల్లగొండకి నివేదిక అందిస్తామని తెలిపారు. ఆయన వెంట సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ ఉన్నారు.



# ఐక్య పోరాటాలతో కార్మికులు హక్కులను సాధించుకోవాలి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులుముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

### మాడ్గులపల్లి,వేములపల్లి లో ఘనంగా మేడే వేడుకలు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి/వేములపల్లి:**

కార్మికుల హక్కుల సాధన కోసం నాటి కార్మికుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు.గురువారం కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా 12 గం.ల పని విధానం రద్దు చేయాలని,పనికి తగ్గ సమాన వేతనం ఇవ్వాలని,వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం కార్మికులు పోరాడి విజయం సాధించిన రోజుకు ప్రతీకగా ప్రతి ఏటా మేడే ను జరుపుకుంటామన్నారు.ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదంతో కార్మికులు ఏకమై ఉద్యమాలు చేశారన్నారు.నాటి కార్మిక పోరాటాలలో అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులయ్యారు అన్నారు.కానీ ఈ దేశంలో ఇప్పటికి 8 గం.ల పని విధానం పూర్తి స్థాయిలో అమలు చేసే పరిస్థితి లేదన్నారు.అనేక చోట్ల రోజుకు 12,14 గం.ల పని చేయిస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నాలు చేస్తుందన్నారు.29 రకాల చట్టాలను 4 కోడ్ లుగా మార్చి మళ్ళీ కార్మికులను వెట్టి చాకిరీ చేయించేందుకు కార్పోరేట్ లకు లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు.29 రకాల కార్మిక చట్టాలు పూర్తి స్థాయిలో అమలు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.కొత్త కార్మిక చట్టాలను తీసుకొచ్చి సమ్మె చేసే హక్కును,యూనియన్ లను ఏర్పాటు చేసుకునే హక్కులను కాలరాస్తుందన్నారు.మరోవైపు రైతులకు,రైతు కూలీలకు గిట్టుబాటు ధరలు, వేతనాలు పెంచే విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రతి కార్మికుడికి నెలకు 26000 రూపాయల వేతనం ఇవ్వాలన్నారు.ఉద్యోగ భద్రత, జీవనోపాధి , నైపుణ్యాభివృద్ధి కల్పన విషయంలో ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించి కార్మికుల హక్కులను



కాపాడాలన్నారు.8 గం.ల పని విధానం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలన్నారు.కార్మికుల హక్కుల కోసం నాటి నుంచి నేటి వరకు అనునిత్యం పోరాడేది ఎర్రజెండా అన్నారు.నాటి కార్మికుల పోరాట స్ఫూర్తితో నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటం చేయాలన్నారు.కార్మిక ,కూలి సంఘాల్లో సభ్యత్వం తీసుకొని కార్మికుల హక్కుల పోరాటాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్,నగిరె కృష్ణయ్య,జూకూరి నాగయ్య,గడగోజు వెంకటాచారి, కన్నయ్య,మండల నాయకులు కట్ట సతీష్ రెడ్డి, పర్శరాములు,లింగస్వామి,మాధవ్,వెంకన్న,వెంకట్ రెడ్డి,వెంకయ్య,పద్మ, లక్ష్మమ్మ,మాధవి, ఇద్దమ్మ,మహేశ్వరి, యాదమ్మ,ప్రమీల,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో**

మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామ పంచాయతీ చింతలగూడెం సమీపంలోని విశాఖ కంపెనీ వద్ద బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ గట్టేందుకు కార్మికు లందరూ ఐక్యమత్యంతో ముందు అడుగు వేయాలన్నారు.

**తోపుచర్ల భవన నిర్మాణ కార్మికసంఘంఆధ్వర్యంలో**

మాడ్గులపల్లి మండలం తోపు చర్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, పెయింటింగ్ కార్మిక సంఘం, కల్లుగీత కార్మిక సంఘం, ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసి రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మికులు ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**వేములపల్లి మండల కేంద్రంలో**

కార్మికుల హక్కుల సాధన కోసం నాటి నుంచి నేటి వరకు అనునిత్యం పోరాడేది ఎర్ర జెండా ఒక్కటేనని,నాటి కార్మికుల పోరాట స్ఫూర్తితో నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవాలంబిస్తున్న కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటంచేయాలని సిపిఎం వేములపల్లి మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాల్గొని ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు చల్లభట్ల ప్రణీత్ రెడ్డి,వడ్డగాని సైదులు, పుట్టల సైదులు,అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తోట జానకి రాములు, నరేష్, శ్రీనివాస్, మాధవరెడ్డి,బాబా, వీరయ్య, సతీష్, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# 2025 ఐపీఎల్‌లో పంజాబ్ ఆరో విజయం

**అక్షిత ప్రతినిధి :**

2025 ఐపీఎల్?లో పంజాబ్ ఆరో విజయం నమోదు చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్?లో పంజాబ్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 191 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 19. 4 ఓవర్లలో ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72 పరుగులు), ప్రభ్?సిమ్రమన్ సింగ్ (54 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో శశాంక్ సింగ్ (23) రాణించాడు. చెన్నై బౌలర్లలో పతీరణ, ఖలీల్ అహ్మద్ చెరో 2, నూర్ అహ్మద్, జడేజా తలో 1 వికెట్ దక్కించుకున్నాకు. సూపర్ ఇన్నింగ్స్?తో అదరగొట్టిన అయ్యర్?కు్. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.కాగా, తాజా విజయంతో పంజాబ్ ప్లేఆఫ్స్?కు మరింత చేరువైంది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్?ల్లో ఆరో విజయంతో (1 ఫలితం తేలలేదు) టాప్ 2లోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం పంజాబ్ 13 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ఎనిమిదో ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించింది. కాగా, చెపాక్‌లో సీఎస్కేకు వరుసగా ఇది ఐదో ఓటమి. ఐపీఎల్ చరిత్రలో చెన్నై జట్టు చెపాక్ మైదానంలో వరుసగా ఇన్ని మ్యాచ్‌ల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో వికెట్ తీశారు గత మ్యాచ్ వర్షం కారణంగా రద్దవగా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ సమష్టి కృషి చేసింది. 19.4 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 23 పరుగులకే ఔటవగా.. ప్రభు సిమ్రాన్ సింగ్ అర్ధ శతకంతో అదరగొట్టాడు. 36 బంతుల్లో 54 పరుగులు చేసి 5 ఫోర్లు, 3 సిక్సర్లతో రాణించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ భారీ స్కోర్ చేసి మరోసారి తన విలువను చాటి చెప్పాడు. 41 బంతుల్లో 72 పరుగులు చేసి దుమ్మురేపాడు. 5 ఫోర్లు, 4 సిక్సర్లు బాది విలువైన ఇన్నింగ్స్ శ్రేయస్ ఆడాడు. నేహాల్ వదెరా (5) నిరాశపర్చగా.. శశాంక్ సింగ్ 23 పరుగులతో జట్టుకు కావాల్సిన గెలుపు రన్స్‌ను సాధించాడు. సూర్యాన్ష్ హెగ్డే ఒక పరుగుకే ఔటవగా.. జోష్ ఇంగ్లీస్, మార్కో జెన్సన్ కొన్ని పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించారు.అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్‌లో బౌలర్లు కూడా ఓటముల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్లపై మొదట చేతులెత్తేసిన బౌలర్లు అనంతరం పట్టుసాధించినా కూడా చివరి వరకు కొనసాగించలేకపోయారు. ఖలీల్ అహ్మద్, మతీష పతిరణ రెండేసి వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు. బౌలర్లకు తోడు క్యాచ్‌లు వదిలిపెట్టడం జట్టుకు పరాభవం పట్టింది. హ్యాట్రిక్ ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాల సంఖ్య 8కి చేరాయి. ఆడిన 10 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచి 8 మ్యాచ్‌లను ఓడిపోయి పాయింట్ల పట్టికలో ఆఖరున నిలిచింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయిన ఎల్లో ఆర్మీ మిగతా రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే కొంత పరువు నిలబెట్టుకుంది. లేకపోతే అత్యంత ఫెయిల్యూర్ జట్టుగా ముద్ర వేసుకుంటుంది. నిలకడగా ఆడుతూ ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంటున్న పంజాబ్ కింగ్స్ మరో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆడిన 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సొంతం చేసుకోగా.. ఐదు ఓటములను చవిచూసింది. పంజాబ్ ప్రదర్శన ఇదే స్థాయిలో కొనసాగితే సీజన్‌లో ముందడుగు వేసే అవకాశం ఉంది.




## చహల్ సంపాదన చూసి అవాక్కవాల్సిందే

**అక్షిత ప్రతినిధి :**

భారత క్రికెట్ టీములో అనేక మంది ఆటగాళ్లు తమ ప్రతిభతో అదరగొడుతున్నా..అందులో ముఖ్యంగా యుజ్వేంద్ర చహల్ బౌలింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. చహల్ గత కొన్ని సీజన్లలో తన బౌలింగ్ తో ఐపీఎల్ లో కీలక పాత్ పోషించారు. చాహల్ ఆటలోనే కాదు..తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తి. చాలా సరదాగా ఉంటాడు. అంతర్జాతీయ క్రికెట్లోనే కూడా ఐపీఎల్ లోనూ తనదైన ముద్ర వేశాడు. ప్రస్తుతం చాహల్ %ఖూూ% 2025లో హ్యాట్రిక్ సాధించి వార్తల్లో నిలిచాడు. అయితే, యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను అధికారిగా భారత ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నాడన్న సంగతి చాలా మందికి తెలుసు. యుజ్వేంద్ర చాహల్ ఎంత సంపాదిస్తున్నారో తెలుసుకుందాం. యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. బీసీసీ, %ఖూూ% తో పాటు ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ గా మంచి జీతం అందుకుంటున్నాడు. పలు నివేదికల ప్రకారం...చాహల్ ప్రతి నెలా ఆదాయపు పన్ను శాఖ నుండి రూ.44,900 నుండి రూ. 1,42,400 వరకు జీతం తీసుకుంటున్నాడు. అయితే, ఈ జీతం గురించి అధికారిక సమాచారం లేదు. అంతేకాదు ఐపీఎల్ 2025 సీజన్‌లో కోట్లలో సంపాదించాడు . చాహెల్ మ్యాచ్ ప్రాతిపదికన డబ్బు తీసుకుంటున్నాడు. గతంలో చెస్ ఆడేవాడు.. జూనియర్ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన యుజ్వేంద్ర చాహల్, 2011లో హర్యానా తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్ అరంగేట్రం చేశాడు. అదే సంవత్సరం, ముంబై ఇండియన్స్ అతనిని తమ %ఖూూ% జట్టులో చేర్చుకుంది. క్రికెట్‌లోనే కాదు, యుజ్వేంద్ర చాహల్ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల నుండి కూడా బాగా సంపాదిస్తాడు. చాహల్ తన ఐపీఎల్ ప్రయాణాన్ని ముంబై ఇండియన్స్ తో ప్రారంభించాడు. ఆపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తన పేరును నిలబెట్టుకుని..తర్వాత రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టులో చేరాడు. పంజాబ్ తరపున అతని చేరిక జట్టుకు బౌలింగ్ విభాగంలో మరింత ప్రాముఖ్యతను పెంచుతుంది.

# సంస్థ మారేందుకు సై!..

## వచ్చే ఏడాదికాలంలో కంపెనీలను మారనున్న మెజారిటీ ఉద్యోగులు! ఏవోఎన్ సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ,**

దేశంలోని ఉద్యోగుల్లో చాలామంది ఇప్పుడున్న కంపెనీలను వీడే యోచనలో ఉన్నట్టు ఓ తాజా సర్వేలో తేలింది. వచ్చే ఏడాదికాలంలో కొత్త సంస్థల్లో చేరేందుకే మెజారిటీ వర్కర్లు ఆసక్తి చూపుతున్నారని ప్రముఖ గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ ఏవోఎన్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ ఏడాదికిగాను చేపట్టిన ఈ ఎంప్లాయి సెంటిమెంట్ స్టడీలో పాల్గొన్నవారిలో 82 శాతం మంది ఇప్పుడున్న యాజమాన్యాన్ని వదిలి కొత్త యాజమాన్యం కిందకు వెళ్లాలనే భావిస్తున్నారని స్పష్టమైంది. ప్రపంచవ్యాప్తంగా తీసుకుంటే ఇది 60 శాతంగా ఉన్నది. భారత్, అమెరికా, చైనా, బ్రిటన్, ఆస్ట్రేలియా తదితర 23 దేశాల్లో ఈ సర్వే జరిగింది. 9 వేలకుపైగా ఉద్యోగుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ క్రమంలోనే భారత్‌లో ఎక్కువమంది ప్రస్తుత కంపెనీల్లో ఉద్యోగాలను మానేసి కొత్త కంపెనీల్లో వెతుక్కోవాలని ఆలోచిస్తున్నారు. ఇక 7 శాతం మంది తమకు తక్కువ వేతనాలు వస్తున్నట్టు ఆవేదన చెందుతున్నారు. ఇలా అనేక అసంతృప్తుల నడుమ జాబ్ చేంజ్‌కే అధికులు మొగ్గు చూపుతున్నట్టు సర్వే పేర్కొన్నది.

## చిన్న సంస్థలే దన్ను

దేశీయ సేవల రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 63.03 శాతం మంది రూ.500 కోట్ల కంటే తక్కువ ఉత్పత్తిని చేస్తున్న కంపెనీల్లోనే ఉన్నట్టు బుధవారం విడుదలైన ప్రభుత్వ సర్వే తెలియజేసింది. పైలట్ ప్రాజెక్టు కింద తొలిసారి జరిగిన ఈ సర్వేలో రూ.500 కోట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న కంపెనీలు ఉపాధినివ్వడం కన్నా ఆస్తుల్ని పెంచుకోవడంలోనే కీలకంగా ఉన్నాయని తేలింది. సేవా రంగ సంస్థల ఆస్తుల్లో 62.77 శాతం వాటా బడా సంస్థలకు చెందినవే మరి. సేవా రంగ సంస్థల వార్షిక సర్వే పేరిట కేంద్ర గణాంకాలు, కార్యాచరణ మంత్రిత్వ శాఖ ఈ అధ్యయనాన్ని చేసింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## భారీగా స్కోడా కార్ల రీకాల్

**న్యూఢిల్లీ,**

వాహన సంస్థ స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ 47 వేల యూనిట్ల వాహనాలను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. వీటిలో టైగన్, వర్చస్, కుషక్యూ మాడళ్లు ఉన్నాయి.వెనుక సీటు బెల్ట్ తయారీలో లోపం తలెత్తడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) వెల్లడించింది వీటిలో మే 24, 2024 నుంచి ఏప్రిల్ 1, 2025 వరకు తయారైన 21,513 యూనిట్ల టైగన్, వర్చస్ మాడళ్లు ఉన్నాయి. అలాగే 25,722 యూనిట్ల కుషక్యూ, స్లావియా, కైలాఖ్ మాడళు ఉన్నాయి.



# ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం



కోదాడ అక్షిత ప్రతినిధి

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరి. శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి. పాండు, ఆధ్వర్యంలో ఊటుకూరి వెంకటలక్ష్మి వర్ధంతిసందర్భంగా ముకుందాపురంలోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో వారి భర్త వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించడం జరిగింది అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్ప దానమని ప్రతి వర్ధంతిలో అన్నదానం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డోగుపర్తి హైమావతి. ఓరుగంటి స్వాతి. గన్నవరపు కనకమహాలక్ష్మి. రాయపూడి సునీత ఇందిరా అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ. జ్యోతి .పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ



అక్షిత ప్రతినిధి

నేలకొండపల్లి సిఐటియు ఆధ్వర్యంలో సార్ మేస్త్రీల అడ్డ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ ఖాజామియా జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఖాజామియా మాట్లాడుతూ ఎంతోమంది కార్మికుల పోరాటాల ఫలితమే మనం 8 గంటల పని చేస్తున్నామని అన్నారు.కార్మికులందరు మన కర్మికచట్టలను కాపాడుకోవటానికి ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈనెల 25 న నేలకొండపల్లి బస్టాండ్ దగ్గర ఆదివారం నేలకొండపల్లి మండల మహాసభ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతున్నదని ఈ మహాసభకు మండలంలోని కర్మికసోదరులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.అలాగే చాలామంది కార్మిక సోదరులు వెల్ఫేర్ బోర్డులో సభ్యత్వం (లేబర్ ఇన్స్యూరెన్స్ కార్డు)తీసుకోవట్లేదు అందరూ కార్మిక సోదరులు సభ్యత్వం నమోదు చేసుకోవాలని తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలనికోరారు. కార్మిక సోదరులకు మేడే శుభకాంక్షలు తెలిపారు.

# ఆత్మీయ మిత్రునికి అండగా నిలిచిన తోటి మిత్రులు



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలో 2004-2005 ఎస్ఎస్ సి బ్యాచ్ మిత్రులతో కలిసి చదువుకున్న మహేష్ తను సొంత తమ్ముడు అకాల మరణం పట్ల, గురువారం మహేష్ తోటి మిత్రులు కలిసి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి అండగా నిలబడి, పదవ తరగతి బ్యాచ్ తరఫున అందరి సహకారంతో 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయానికి సహకరించిన మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాల్లో మరింతగా మీరు పాల్గొనే అవకాశం భగవంతుడు కల్పించాలని కోరుతున్నానని అన్నారు. అనంతరం అంతక్రియలో పాల్గొన్న 2004- 5 ఎస్ఎస్ సి బ్యాచ్ మిత్రులు.


# ఇంటర్ విద్యార్థులకి సైకిల్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట అక్షిత ప్రతినిధి

2024-25 సం, ఇంటర్మీడియట్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా గురువారం నాడు సైకిల్ బహుమతులు అందజేశారు. మొత్తం ఐదుగురు విద్యార్థులు బహుమతి పొందగా అందులో ముగ్గురు విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటకు చెందినవారు కావడం విశేషం. వారిలో ధీరజ్ కుమార్(ఎంపిసి) శ్రేష్ట (సిఈసి) ,నందిని (ఎంఎల్టి). అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ యం. హనుమంతరావు అభినందిస్తూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల ప్రధానాచార్యులను మరియు కళాశాల అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ, డిఐఇఓ రమణి, బిసి, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రోడ్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి..




మూడు మీటర్ల రోడ్డు స్థలం అనుమతులకు వీరుద్ధంగా ఆక్రమించుకొని నిర్మాణం పై



## చర్యలు చేపట్టాలి ఆకుల సతీష్..

మేడ్చల్, అక్షిత బ్యూరో :

నిజాంపేట్ పరిధిలో బాచుపల్లి గ్రామం నందు సర్వేనెంబర్ 345, 406 రేణుక ఎల్లమ్మ కాల నీ నందు 30 ఫీట్ల రోడ్డుని 40 చెట్ల అప్రోచ్ రోడ్ గా చూపించుకొని అక్రమ అనుమతులు రైజ్ హారిజన్ డెవలపర్స్ వారు అనుమతులు పొందడంపై మరియు సర్వేనెంబర్ 486 ప్లాట్ నెంబర్ 114 రేణుక ఎల్లమ్మ కాలనీలో మూడు మీటర్ల రోడ్డు స్థలం అనుమతులకు వీరుద్ధంగా ఆక్రమించుకొని నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ కాలనీ లేఔట్ రోడ్లన్నీ కూడా 30 ఫీట్లలో మాత్రమే ఉన్న రైజ్ హారిజన్ డెవలపర్స్ మాత్రం అప్రోచ్ రోడ్ 40%ట్% ఉండాలి కానీ 30%ట్% రోడ్తో అక్రమ నిర్మాణం అనుమతులు ఎలా మంజూరు చేశారు అని ప్రశ్నించడం కాకుండా తక్షణం నిర్మాణం అనుమతులు రద్దు చేయాలని మరియు రేణుక ఎల్లమ్మ కాలనీలో సర్వేనెంబర్ 486 ప్లాట్ నెంబర్ 114 టీఎస్పీ పాస్ ఇన్స్టంట్ అనుమతులు రెండంతస్తుల పొందడమే కాకుండా 25 ఫీట్ల రోడ్లో మూడు మీటర్లు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేయడం దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు సర్వే చేసి మార్కింగ్ మాత్రమే చేసి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొని, కాంగ్రెస్ నేత రోడ్ ఆక్రమణ అక్రమ నిర్మాణం ఎలాంటి ఆటంకం లేకుండా జరగడానికి మున్సిపల్ అధికారుల సహకారమే కారణమని, తక్షణమే రోడ్ ఆక్రమణ పై కూల్చివేయాలని మరియు అనుమతులు రద్దు చేయడం కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కవితా రెడ్డి,అరుణ్ రావు, పివి శ్రీనివాస్, మాధవరావు, మురళి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు...




# కదం తొక్కిన సర్కారు బడి

## ప్రభుత్వ బడి పిల్లలు - ప్రతిభ గల పిడుగులు

## సర్కారు బడి ప్రిన్సిపాల్ శ్రీనివాస్



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కదం తొక్కిన సర్కారు బడి పిల్లలు 100% శాతం ఫలితాలు సాధించిన సందర్భంగా తిరుమలగిరి అడ్డరోడ్డు నుండి పాఠశాల వరకు అధిక మార్కులు సాధించిన అనరాశి వైష్ణవి (549), ముత్యాల సాయి తరుణ్ (536), కడవ సాత్విక (535) , తాటిపాముల పూజ (531), గుండ్లపల్లి సాయి చరణ్ (523) , బొట్టు మధులత (521), సోమేశ్ కుమార్ (518), లు వీరితోపాటు 500 పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులను డప్పు చప్పుల్లతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ బడి పిల్లలు ప్రతిభ గల పిడుగులు ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని అని అన్నారు. ఒక కార్పొరేట్ స్కూల్ దీటుగా విద్యను అందించే బాధ్యత మాది అని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులందరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, భూక్యా లక్ష్మణ్ నాయక్, వెంకన్న, ఉపేంద్ర, ఎల్లయ్య, హాస్టల్ వార్డెన్ ఝాన్సిరాణి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన అందే నాని



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలం ఆకునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను గురువారం ప్రత్యేక అధికారి చేర్యాల ఎంపీడీవో ఎండి. మహబూబ్ అలీ, గ్రామ కార్యదర్శి సందీప్ తో కలిసి ఇండ్ల సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రాజు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోళ్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందె నాని మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల సంక్షేమానికి పాటుపడుతుందని, ముఖ్యంగా విద్య, వైద్య ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం, జనగామ నియోజకవర్గంలో 3500 ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారుల సర్వే కూడా పూర్తి చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, జనగామ నియోజకవర్గ ప్రజల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## ఘనంగా బిఆర్ టియు మేడే వేడుకలు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: మేడే సందర్భంగా జనగామ శాసనసభ్యులు డాక్టర్.పల్లారాజేశ్వర్ రెడ్డి ఆదేశాను సారం గురువారం చేర్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ టియు నాయకులు ముస్త్యాల గణేష్ జెండాను ఎగరవేయగా, పెద్ద చెరువు కట్ట వద్ద హమాలీ సంఘం నాయకులు పూర్మ వెంకట్ రెడ్డి బి ఆర్ టియు హమాలి సంఘం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య , పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకు గారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి,మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్ ,యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య , అధికార ప్రతినిధి మంచాల కొండయ్య, ఉడుముల భాస్కర్ రెడ్డి, ఒగ్గు శ్రీశైలం, ఔషర్ల కిషోర్, కోఆప్షన్ నెంబర్స్, పార్టీ కార్యవర్గం అనుబంధ కమిటీల బాధ్యులు,వార్డు ఇన్చార్జులు, వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు, కార్మిక సంఘం నాయకులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో మే డే గురువారం నిర్వహించారు. హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ జెండా, మినీ డిసిఎం డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ జెండాల ఆవిష్కరణల కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచకార్మిక దినోత్సవం జరుపుకుంటున్న నియోజకవర్గ కార్మిక, కర్షక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, యడవెల్లి శ్రీనివాసరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండి.మక్దూమ్ పాషా,ఎండి.ఇలియాస్ ఖాన్, పిన్నబోయిన శ్రీనివాస యాదవ్, పిసికే ప్రసాద్, కార్మిక విభాగం నాయకులు దుండిగాల అంజయ్య, ఐల వెంకన్న, పట్టేం శ్రీనివాసరావు, అంగోతు హాతీరాంనాయక్, మట్టపల్లి సైదయ్య యాదవ్, పునాటి లక్ష్మీనారాయణ, పేరాల కృపాకర్రావు, ఎండి. షోయబ్, పెండ్యాల పద్మ, తిరుపతయ్యగౌడ్, డి.ప్రకాష్ నాయక్, అసిమ్, మాచర్ల అంజయ్య, అంజన్ రాజు, మేగ్య, శ్రీను, గయాస్, రామవతారం, ఖాజా, బీమ్లనాయక్, చిమట మల్లయ్య యాదవ్, బాబా, సాయి, ఎండి.ఫయాజ్, గంగుల బిక్షం, పట్టాభి, యాదగిరి, చలికంటి యాదగిరి, ఏం.రవీందర్ నాయక్, జానకిరెడ్డి, గురుకులాల అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు వి.సురేష్ నాయక్, ధనమ్మ, ఉమా, నాంపల్లి యేసు ఉన్నారు.

# శేఖర్ రెడ్డికి జెడిఎగా పదోన్నతి

## అభినందనల వెల్లువ

అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిగా పనిచేస్తూ వ్యవసాయ శాఖ జెడిఎ గా పదోన్నతి పొందిన వై.శేఖర్ రెడ్డి ని సెర్ప్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు గురువారం డిఆర్ డిఏ కార్యాలయంలోని అయన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ జాయింట్ యాక్షన్కమిటీ నాయకులు వి.యాదయ్య, జి.నరహరి, బాషపాక చంద్రశేఖర్, బి.శ్రీనివాస్, జీడికళ్ళు, ఆర్.శ్రీదేవి, ఎన్.శ్రీదేవి, జానకి, శ్రీనివాస్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# శృతి హాసన్ పోస్ట్ చూసి కంగారు పడుతున్న ఫ్యాన్స్..

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ తెలుగులో గబ్బర్ సింగ్ చిత్రంతో మంచి హిట్ కొట్టి ఆ తర్వాత వరుస అవకాశాలని అందిపుచ్చుకుంది. ప్రస్తుతం టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న శృతి సింగర్‌గా.. మ్యూజిక్ డైరెక్టర్‌గా.. హీరోయిన్‌గా కూడా సత్తా చాటుతోంది. సినిమాల్లో సక్సెస్ బాగానే ఉన్నా.. నిజ జీవితంలో రిలేషన్‌ల విషయంలో మాత్రం బొక్క బోర్లా పడింది. ఇప్పటి వరకు ముగ్గురితో ప్రేమాయణం నడిపింది. ఆ మూడు లవ్ స్టోరీలు ఫెయిల్యూర్ అయ్యాయి. సినిమాల కన్నా కూడా శృతి హాసన్ ఈ మూడు రిలేషన్స్‌తోనే ట్రెండింగ్‌లో నిలిచింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన శృతి హాసన్.. నేను నా రిలేషన్స్‌లో చాలా నిజాయితీగా ఉన్నాను. ఆ రిలేషన్స్ ఫెయిల్ అయినపుడు నా లవర్స్‌ను తప్పుబట్టడం లేదు కాని నా బ్రేకప్స్ నుంచి చాలా నేర్చుకున్నాను. అవి నా ఎదుగుదలకు ఉపయోగపడతాయి అంటూ ఉపోద్ఘాతం చెప్పుకొచ్చింది. అదే ఇంటర్వ్యూలో తల్లిదండ్రుల విడాకుల గురించి కూడా మాట్లాడింది. మా అమ్మానాన్న విడిపోయిన తర్వాత నా జీవితం తల్లకిందులు అయిపోయింది. చెన్నై నుంచి ముంబై వెళ్లి అక్కడ ఎన్నో బాధలు పడ్డాము. మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగే మాకు లోకల్ ట్రైన్‌లో తిరిగే పరిస్థితి వచ్చింది' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది శృతి హాసన్.



# షారుఖ్ అభ్యర్థన మేరకు..

బాలీవుడ్‌లో షారుఖ్, దీపికా పడుకోన్ కాంబినేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హిందీ చిత్రసీమలో హిట్‌పెయిర్‌గా వారికి గుర్తింపు ఉంది. ఇప్పటివరకు వీరిద్దరు కలిసి ఐదు చిత్రాల్లో నటించగా..అవన్నీ సూపర్‌హిట్స్‌గా నిలిచాయి. తాజాగా ఈ జోడీ 'కింగ్' సినిమాలో నటించనుంది.

షారుఖ్‌ఖాన్ తనయ సుహానా ఖాన్ ప్రధాన పాత్ర లో రూపొందుతున్న ఈ చిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. సుహానాఖాన్ గురువు పాత్రలో షారుఖ్‌ఖాన్ నటిస్తున్నారని తెలిసింది. ఈ సినిమాలో దీపికా పడుకోన్ అతిథి పాత్రలో నటిస్తుందంటూ వార్తలొచ్చాయి. అవన్నీ పుకార్లేనని చిత్రబృందం కొద్ది వారాల క్రితం వివరణ ఇచ్చింది. తాజా సమాచారం ప్రకారం దీపికా పడుకోన్ ఈ సినిమాలో భాగం కానుందని తెలిసింది. తొలుత ఈ సినిమా కోసం 'కింగ్' టీమ్ తనను సంప్రదించినప్పుడు దీపికా పడుకోన్ సున్నితంగా తిరస్కరించిందట.







# 'జైలర్-2'లో బాలకృష్ణ?

దక్షిణాదిలో సెన్సేషనల్ కాంబోకు రంగం సిద్ధమైందా? అగ్ర హీరోలు రజనీకాంత్, బాలకృష్ణ సిల్వర్ స్క్రీన్‌పై తమ పవర్‌ప్యాక్డ్ పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టబోతున్నారా? ఇప్పుడీ వార్త దక్షిణాదిలో హాట్‌టాపిక్‌గా మారింది. రజనీకాంత్ నటించిన 'జైలర్' చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడంతో సీక్వెల్‌గా రాబోతున్న 'జైలర్-2'పై భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది. ఇందులో ఓ కీలకమైన అతిథి పాత్ర కోసం చిత్రబృందం బాలకృష్ణను సంప్రదించిదట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారని తమిళ సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. తొలిభాగం 'జైలర్'లో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ వంటి అగ్ర నటులు కీలకమైన అతిథి పాత్రల్లో కనిపించారు.

# 1960 నాటి తెలంగాణ కథ 'భోగి'

1960ల నాటి ఉత్తర తెలంగాణ నేపథ్య కథాంశంతో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రానికి 'భోగి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. సంపత్‌నంది దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. బుధవారం నుంచి షూటింగ్ మొదలుపెడుతున్నట్లు చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. విధి, పోరాటం, మార్పు అంటూ దర్శకుడు కథను నరేట్ చేస్తుండగా..హీరో శర్వానంద్ ఆయన మాటల్ని ఆసక్తిగా వింటూ ఓ యుద్ధం, సంఘర్షణతో కూడిన ప్రపంచాన్ని ఊహిస్తుంటాడు.





# ఆత్మ కలిగిన యంత్రాలు

స్వీయ దర్శకత్వంలో పూర్వాజ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'కిల్లర్'. థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్‌ఆర్, ఏయు అండ్ ఐ పతాకాలపై పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఏ.పద్మనాభ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. త్వరలో విడుదలకానుంది. బుధవారం ఈ చిత్ర గ్లింప్స్‌ను తెలుగు, కన్నడ భాషల్లో విడుదల చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలిమెంట్స్‌తో గ్లింప్స్ ఇంట్రెస్టింగ్‌గా సాగింది. ఇందులో ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేధస్సు రహస్యాలను వెల్లడించారు. ఆత్మ కలిగిన యంత్రాలను చూస్తారంటూ వైమానిక శాస్త్రంలో చెప్పిందే నిజం కాబోతుందా అనే ప్రశ్నతో గ్లింప్స్ ఆసక్తిని పెంచింది. ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: ఆశీర్వాద్, సుమన్ జీవ, రచన-దర్శకత్వం: పూర్వాజ్.

# తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక సేవకుడు బత్తుల సోమయ్యకు డాక్టరేట్ ప్రధానం








## -బోదకాలు బాధ విముక్తి సాధకుడు -సామాజిక సేవా తత్పరుడు స్నేహా శిలి మృదు స్వభావి బత్తుల సోమయ్య

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

బత్తుల సోమయ్య నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో 1959 ఆగస్టు 12 న బత్తుల ఎల్లయ్య -రామలింగమ్మ అనే గీత కార్మిక దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించాడు. ఆనాడు తన తాతతండ్రుల జమిందారు వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటంలో పాల్గొన్న వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న వ్యక్తి బత్తుల సోమయ్య.తన 20 ఏండ్ల వయస్సులోనే గ్రామంలో భూ స్వాములు తమ పాలేరులకు కూలీలకు తక్కువ కొలకుండలతో ధాన్యాన్ని ఇస్తుండగా ఇది అన్యాయమని పాలేరులను కూలిలను ఐక్యం చేసి నెల రోజుల పాటు పోరాటం చేసి భూ స్వాములు తమ భార్య బిడ్డలతో పొలాలలోకి దిగి వరికోతలు కోస్తూ ఆ పనులు చేయలేక చివరికి పాలేరుల కూలీల డిమాండ్లన్ని అంగికరించేలా బత్తుల సోమయ్య చేయగలిగాడు. అక్కడి నుండి మొదలైనా తన రాజకీయ ప్రస్థానం ఖమ్మం జిల్లా గువ్వలగూడెం గ్రామానికి చెందిన శాఖమూరి అప్పయ్య- సౌభాగ్యమ్మ పుణ్య దంపతుల 6వ కుమార్తె శాఖమూరి పంకజను 1983 లో వివాహం చేసుకున్నారు. తదుపరి ఆమె ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించిడంతో ఖమ్మంలో సోమయ్య సింగరేణి ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ గా స్థిరపడినారు. వీరికి సంతానం ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. అనాడు ఖమ్మంలో ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అన్ని యూనియనులను ఏకత్రాటిపై నడిపించి జిల్లా అధికారులతో చర్చించి సమస్యలను పరిస్కరించడంలో ముందు నిలిచాడు. నిరుపేద ఆడపిల్లలకు వివాహాలు పేద విద్యార్థులకు ఇద్దరు ఆనాధలకు చదువు చెప్పించడంలోను ఇంకా అనేక మందికి సాయపడ్డాడు. తెలంగాణలో జరుగుతున్న విద్యా ఉద్యోగాలు నీళ్ళు నిధుల పంపకాలపై అన్యాయాన్ని ఖండించాలని అప్పట్లో కేసిఆర్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీలకంగా పాల్గొని రాస్తారోకోలు ధర్నాలు వంటవార్పు పల్లెనిద్ర పల్లెబాట తదితర కార్యక్రమాల్లో కొన్ని వందల మందిని ఏకతాటిపై ఉద్యమాన్ని నడిపించి లాఠీ దెబ్బలు తిని కేసిఆర్ తో పాటు ఆరేస్తే జైలు జీవితాన్ని గడిపిన ఘనత బత్తుల సోమయ్యది. తెలంగాణ రాష్ట్రం సిద్దించిన అనంతరం తెలంగాణ కోసం అమరులైనా కుటుంబాలకు మరియు తనను వెన్నంటి పోరాడిన ఉద్యమకారులకు తెలంగాణ ఫలాలు అందాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సోమయ్య పోరాటం కొనసాగిస్తున్నారు. తను నిత్యం ప్రజా ప్రమోజనాల కోరకు పోరాటాలు ఉద్యమాలు చిత్తశుది తోటి చేసిన కారణంగానే అనేక మంది పేదల ఊపిర్లను చిదిమేస్తూ నాటి ప్రభుత్వాల వెన్ను దన్నుతో కొనసాగిన "మైక్రోఫైనాన్స్ కంపెనీల బలవంతపు వసూళ్ళకు వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి వ్యక్తి బత్తుల సోమన్న. ఇది ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం కాకుండా కాపాడింది. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గీతకార్మికుల తరుపున తెలంగాణ ప్రభుత్వంతో పోరాడి గీతకార్మికుల సొసైటీలు ప్రభుత్వానికి కట్టవలసిన 18 కోట్లరూపాయల బకాయిలు రద్దు చేయించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో గల ఇస్లావత్ తండ దగ్గర మేజర్ లిస్ట్ ఇరిగేషన్ కి సైతం ప్లాన్ రూపోందించి ప్రభుత్వానికి సమర్పించి మంజూరు చేయించిన అపర భగీరథుడు. అదే కేసిఆర్ పెట్టిన పేరు నేటి భక్త రామదాసు ప్రాజెక్ట్ పేరోందింది.పాలేరు నియోజకవర్గంలో 9 చెక్ డ్యాముల నిర్మాణానికి పథకం రుపోందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్మాణం చేయించారు. నల్లమల్ల అడువుల్లో అమరాబాద్ ప్రాంతంలో యూరేనియం తవ్వకాలు ప్రారంభించగా ప్రొఫేసర్ కోదండం రాంతో కలిసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడ్డారు.ఎన్నో పోరాటాలు చేసి యురేనియం తవ్వకాలను అడ్డుకోవడం జరిగింది. అది చెప్పుకోలేని బాధ వైద్యానికి లొంగని వ్యాది తమ శరీర అవయవాలని భారంగా మోయాల్సిన దుస్థితి జీవితాంతం నరకప్రాయంగా గడపాల్సిన పరిస్థితి అలాంటి పరిస్థితుల్లో ఏ పని చేయలేక పని చేయందే భుక్తి గడవక ఆకలితో అలమటించే ఆక్రందనలు ఇది బోదకాలు వ్యాధిగ్రస్తుల జీవితం.వారి ఆవేదనను చూసి బత్తుల సోమయ్య చలించిపోయాడు. వీరి గురించి ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవట్లేదు. అసలు సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తాయి. ఇది కేవలం ఒక ఆరోగ్య సమస్యగానే చూస్తూన్నారు తప్ప శారీరిక వైకల్యంగాను సమాజంలోను సాటివారు చూసే చిన్నచూపుతో మానసిక వేదనగాను ఎవరు పరిగణించట్లేదనే విషయాన్ని తొలుత బత్తుల సోమన్న గుర్తించారు. వారి స్థితిగతులు ఆరోగ్య సమస్యలు నిత్యనరకంగా మారిన జీవన విధానం వైద్యం చేయించుకోలేని అసహాయత శాశ్వత వైకల్యంగా మారిన శరీరాంగాలు వెలివేసినట్లుగా చూస్తున్న సమాజం ఉష్ణకాసారంగా మారిన దేహం ఇవన్ని బోదకాలు వ్యాధిగ్రస్తులను ఎంత వేదనకు గురిచేస్తున్నాయో అధ్యయనం చేసి నివేదికగా రూపొందించి ప్రభుత్వానికి అందజేశారు. ఏళ్ళనాటి కనీళ్ళకు రూపం ఇచ్చి బత్తుల సోమన్న చేతిలో నివేదికగా మారి ప్రభుత్వాన్ని చేరగా ఈ నివేదిక కేసిఆర్ ప్రభుత్వాన్ని చల్లింపచేసి కదిలిక వచ్చి యుద్ద ప్రాతిప్రదికన వారి సంక్షేమం కోసం కార్యక్రమాలు రూపొందించారు.రాష్ట్ర వ్యాప్తంగా 55 వేల 672 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులకు పెన్షన్ మరియు ఉచిత వైద్యం అందజేయబడ్డాయి.ఇది బత్తుల సోమన్న నిస్వార్ధంగా భాధితుల పక్షాన నిలిచి పోరాడబట్టె ప్రభుత్వం గుర్తించింది. ఒక వ్యవస్థ పోరాడవలిసిన సమస్య మీద ఒంటరి పోరు చేసి సాధించారు అన్న తృప్తికి మించి ఇందులో సోమన్న పొందింది ఏమి లేదు. బాధితులు చూపించే కృతజ్ఞత తప్ప తాను సాధించిన ఈ విజయాన్ని రాజకీయంగా వాడుకోవాలని గాని ఆర్థిక ప్రయోజనాలకు వాడుకోవాలని కానీ సోమన్న ఏనాడు దురాశ పడలేదు. ఐనా ఉద్యమకారులు ప్రజలు ప్రభుత్వంలో తగిన గుర్తింపును ఇవ్వాలని మరియు సోమన్న చరిత్రను పాఠ్యాంశంగా చేర్చితే తప్ప ఒక సామాజిక పోరాటం చరిత్రలో లేకుండా పోతుంది. ఈ యూనివర్సీటి వారు ఆయనకు ఇచ్చిన గౌరవాన్ని గుర్తించైనా తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించాలని కోరుకుంటున్నారు. తాను చేసింది కేవలం సేవ మాత్రమే అని భావించాడు. కాబట్టే ఆది వెలుగులోకి రాలేదు. దాన్ని వెలుగులోకి తేచ్చే ఈ రోజు ఆయనకు ది న్యూలైఫ్ థీయాలజీకల్ యూనివర్సిటీ ఆఫ్ హైదారాబాద్ (కాలిఫోర్నియా) వారు బత్తుల సోమయ్యకి గౌరవ డాక్టరేట్ ని రవీంద్రభారతిలో ప్రధానం చేశారు. బత్తుల సోమన్న ఆదర్శ ఉద్యమాల నుండి భావితరాల వారు నేర్చుకోవాల్సింది చాలా ఉంది. నిష్పాక్షికత నిబద్ధత అకుంఠిత దీక్ష ఉంటే ఎంతటి సమస్యనైనా సాధించవచ్చునని బత్తుల సోమన్న తన శాంతియుత ఉద్యమ పంథా ద్వారా సమాజానికి చాటి చెప్పాడు.ఇది చరిత్ర మరువని సాక్ష్యం. చారిత్రాత్మక అవసరం ముందు తరాలకు శిలాశాసనం.

## నవదంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండ లం సల్కునూరు గ్రామానికి చెందిన గ్రామ గ్రామ పంచాయతీ ఐదవ వార్డు మాజీ సభ్యుడు కాటిపల్లి పిచ్చయ్య- శోభల కుమార్తె వివాహం స్వగృహంలో జరిగింది..వివాహావేడుకకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై నవ దంపతులను ఆశీర్వాదించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డం రాములమ్మ వెంకన్నయాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం కృష్ణ,ఎస్సీ సెల్ మండల నాయకులు బచ్చలకూరి శోభన్ బాబు, కొమరబోయిన వీరస్వామి, బిఆర్ఎస్ కార్యకర్తలు తుపాకుల సైదులు, గడ్డం వీరబాబు, గంట సైదులు, లొడంగి నవీన్, అంకెపాక నరేష్,బొమ్మగాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా కులగణన కాంగ్రెస్ విజయమే...

**సీఎం నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న నీలం మధు**

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**



దేశ వ్యాప్తంగా జరిగే జనగణనతో పాటు కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ విజయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో కులగణనను చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచి దేశవ్యాప్తంగా కులగణనకు బాటలు వేసినందుకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పూల బొకే అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలని సదుద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ కుల గణన కోసం గొంతు ఎత్తాడని వివరించారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కులగణన చేపట్టడంతో పాటు అసెంబ్లీలో తీర్మానం చేసి దేశానికి దిశా నిర్దేశం చేస్తూ దారి చూపాడని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. రేవంత్ రెడ్డి చొరవతోనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన కోసం నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. జనగణన తో పాటు కుల గణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో కులగణన చేపట్టిన విధానంలోనే దేశవ్యాప్తంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ తరహాలో తెలంగాణలో పాలనను కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను యావద్దేశమే గర్విస్తుందన్నారు.బీసీ కుల గణన చేపట్టి అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్లు బిల్లు పెట్టీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుని దేశవ్యాప్తంగా కుల గణన జరిగేట్లు చర్చ తీసుకుని వచ్చి అనుకున్నది సాధించిన రేవంత్ కు బీసీ వర్గాలు ఋణపడి ఉంటాయన్నారు. బీసీ వర్గాల తరపున ముఖ్యమంత్రి రేవంత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జగతి ఉన్నంతవరకు ఎర్ర జెండా రెపరెపలు

**నోటుకు బిర్యానీకి అమ్ముడుపోని వారే కమ్యూనిస్టులు**

**ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న**

**సమాజానికి ఎర్రజెండా అవసరం**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**మిర్యాలగూడలో మేడే సిఐటియు భారీ ప్రదర్శన**

**మిర్యాలగూడ, మే 1 అక్షిత ప్రతినిధి :**



జగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటదని, నోటుకు బిర్యానీ ప్యాకెట్ కు అమ్ముడుపోని వారే నిజమైన కమ్యూనిస్టులని ఎమ్మెల్సీ, ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న అన్నారు. మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి తెలంగాణ చౌ రాస్తా, బస్టాండు మీదుగా రాజీవ్ చౌక్ వరకు కోలాటాలు, బాణసంచా కాల్చుతూ భారీ ప్రదర్శన రాజీవ్ చౌక్ వరకు జరిగిన అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా అంటేనే పేదల పార్టీ అని నిరంతరం పేదల కోసం పోరాటాలు ఉద్యమాలు చేస్తుంటుందని అలాంటి పార్టీలో కార్యకర్తలుగా పనిచేయడం నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఒక్కొక్క కార్యకర్త లక్ష మందితో సమానమని చెప్పారు. కొన్ని పార్టీలు నోట్లు బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి జన సమీకరణ చేసి గొప్పలు చెప్పుకుంటారని కానీ కమ్యూనిస్టు పార్టీ సభలకు మాత్రం ప్రజలు స్వచ్ఛందంగా వస్తారని తెలిపారు. ఎర్రజెండాను చూస్తేనే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయన్నారు. ప్రజలు ఉన్నంతవరకు వారి సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పనిచేస్తుందని తెలిపారు. ఎప్పటికైనా సమాజానికి ఎర్రజెండా అవసరం ఉంటుందని కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమన్నారు. అనంతరం పాటలతో ఉత్తేజపరిచారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో 80 శాతం మంది ప్రజలు పేదరికంతో అల్లాడుతున్నారని పాలకులే ఈ విషయాన్ని పదే పదే గుర్తు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. పేదల కష్టాలు తీర్చాల్సిన పాలకులు పేదలను మరింతగా పేదరికంలో నెట్టివేస్తున్నారన్నారు. దేశానికి యుద్ధం కాదని దేశ ప్రజలకు శాంతి అవసరమన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి తమ హక్కులను, చట్టాలను సాధించుకున్నారని కానీ ఇప్పటి ప్రభుత్వాలు వాటిని రద్దు చేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. చట్టాలను కాలరాసి కొత్త చట్టాలు తీసుకొచ్చి కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానం కార్మికుల హక్కు అని దానిని రద్దు చేస్తే కార్మికు లోకం ఉవ్వెత్తున ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. దేశ సంపదను పేద ప్రజలకు పంచాల్సిన ప్రభుత్వాలు బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతూ దోచుకొతింటున్నారని ధ్వజమెత్తారు. వైపే ప్రజలు చూస్తున్నారని అనేక దేశాలను ఉదాహరిస్తూ గుర్తు చేశారు.

## ఆకునూరులో ఘనంగా మేడే ఉత్సవాలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా, గురువారం చేర్యాల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఆకునూరు గ్రామంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సిపిఎం, సిఐటియు కార్మికులతో కలిసి ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులు కచ్చేరి నుండి బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ పెట్టుబడుదారుల శ్రమ దోపిడీకి పాలకుల బానిసత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ప్రజలందరినీ ఐక్యం చేసిన రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే అని తెలిపారు. సంపదను సృష్టిస్తున్న శ్రామిక ప్రజానీకానికి సంపదపై ఏమాత్రం హక్కు లేకుండా 18 గంటలు పని చేయించుకుంటూ శ్రమదోపిడికి గురి చేస్తున్న పెట్టుబడుదారులు, 1886 మే 1న 8 గంటలు పని దిన కావాలని పాలకవర్గాలపై సమర శంఖం పూరించి పోరాడిన దినం మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్గం శ్రీకాంత్, దొండకాయల సంపత్, మాద ఐలయ్య, పోష బోయిన రాజయ్య, చిగుళ్ల నరసయ్య సిపిఎం, సిఐటియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## బహిరంగ పత్రిక ప్రకటన

సంకటి మొగులమ్మ భర్త స్వామి వయస్సు 50 ఇంటి నంబర్ 2-38/ S /21 స్టాలిన్ నగర్, మియాపూర్ శేరిలింగంపల్లి, హైదరాబాద్ కి చెందిన నేను నా ఇంటిని నా భర్త ఐన సంకటి స్వామి వయస్సు 51 తండ్రి కిష్టయ్యకి ఇంటి నంబర్ 2-38/ S /21 స్టాలిన్ నగర్, మియాపూర్ లో గల 68 గజాల విస్తీర్ణం గల ఇంటిని 19- 3- 2025 న గిఫ్ట్ డీడ్ చేసి ఇవ్వడం జరిగింది. దీనిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మాకు తెలుపగలరని బహిరంగ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము.

ఇట్లు

**సంకటి మొగులమ్మ**

ఇంటి నంబర్ 2-38/S/21 స్టాలిన్ నగర్, మియాపూర్,

శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా సెల్ : 9505186690


Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 2 మే 2025 పేజీలు : 8

## కార్మికుల ఐక్యతకు నిదర్శనం మేడే



వార్త 8లో

# తగినన్ని లారీలతో ధాన్యాన్ని తరలించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో సరైనన్ని లారీలు లేకపోవడం వల్ల ధాన్యం తరలింపు మందకోడిగా నడుస్తున్నదని తెలుసుకొన్న జిల్లా కలెక్టర్ లారీ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 2లో



## వాటర్ సప్లై వర్కర్స్ సేవలు మరువలేనివి

వార్త 8లో



## కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ

వార్త 8లో

## టిఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే

**మిర్యాలగూడ, మే 1 అక్షిత ప్రతినిధి :**

టిడిపి, టిఎన్టియుసి ఆధ్వర్యంలో గురువారం మే డే నిర్వహించారు. పట్టణంలో బైక్ ర్యాలీగా వెళ్లి ప్రధాన కూడలిల వద్ద టిఎన్టియుసి పతాకాలను ఆవిష్కరించారు. తొలుత టిఎన్టీయుసీ కార్యాలయంలో రాష్ట్ర రైస్ మిల్లుల డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ఎం.అంజిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించి మిర్యాలగూడ టిడిపి ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ వి.శ్రీనివాస్, వెంకన్న, కనకయ్య, అశోక్, శంకర్, చెన్నయ్య, అంజయ్యలు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ మునీర్

**మిర్యాలగూడ, మే 1 అక్షిత ప్రతినిధి :**

సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. గురువారం జనయేత్రీ ఫౌండేషన్, పతంజలి యోగ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక చౌదరి ఫంక్షన్ హాలులో వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ప్రజా సేవలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగ నిర్వాహ కులు నాగేందర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలనువినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ, ప్రతినిత్యం యోగా కూడా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, మనిషి జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలన్నారు. శిబిరంలో సుమారు 80 మందికి బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పతంజలి యోగ గురువు నాగేందర్, కరుణమ్మ, జ్యోతి, సరిత, వెంకటమ్మ, పద్మ, చంద్రకళ, సూర్యకళ, కుసుమ, శ్రీనివాస్, బ్రహ్మచారి, కొత్తపల్లి సైదులు, ల్యాబ్ టెక్నీషియన్లు లక్ష్మణ్, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణ, కార్తీక్, షాహీర్, రఫీ పాల్గొన్నారు





## కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి

వార్త 8లో

# చెస్ ఆట.. మేదస్సుకు పదును

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

చదువుతోపాటు, విద్యార్థులను పాఠ్యాంశేతర విషయాల పట్ల నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పాఠ్యాంశేతర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు . శిక్షణ శిబిరానికి వచ్చిన పిల్లలతోజిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ సబ్జెక్టు అంటే ఇష్టమని ?ఎలాంటి ఆటలు ఇష్టమని, డ్రాయింగ్, పెయింటింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో చెస్ ఆడి చెస్ ను నైపుణ్యంగా ఎలా ఆడి గెలవాలో మెలకువలను తెలియజేశారు.విద్యార్థులు చిన్నప్పటినుంచే చదువుతో పాటు ,అన్ని విషయాలలో ముందు ఉండాలని అన్నారు. శిక్షణ శిబిరాన్ని నల్గొండ పట్టణంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్లు ,స్కెచ్ పెన్లు, వాటర్ కలర్స్ పంపిణీ చేశారుపాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ గేమ్స్, డాన్స్ ,హస్తకళలు, డ్రాయింగ్ మరియు పెయింటింగ్, కెరియర్ గైడెన్స్, నైతిక విలువలు, స్టోరీ టెల్లింగ్ తదితర అంశాలలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి, నాగార్జునసాగర్ బాలకేంద్రం పర్యవేక్షకులు మరియు నల్గొండ బాల కేంద్రం ఇంచార్జ్ బాలు, తదితరులు ఉన్నారు.



# తగినన్ని లారీలతో ధాన్యాన్ని తరలించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో సరైనన్ని లారీలు లేకపోవడం వల్ల ధాన్యం తరలింపు మందకోడిగా నడుస్తున్నదని తెలుసుకొన్న జిల్లా కలెక్టర్ లారీ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎక్కువ వాహనాలు ఏర్పాటు చేసి తక్షణమే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. ధాన్యాన్ని తరలించేందుకు సకాలంలో ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించినప్పటికీ స్పందించనందుకు గాను లారీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్టర్ కు చెల్లింపులు ఆపాలని చెప్పారు. ధాన్యం సేకరణ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్య తప్పదని ఆమె హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. మిల్లర్లు సైతం వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. రైతులు సరైన తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిట్యాలలో ఉన్న ఉదయ రైస్ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని, అలాగే హమాలీలు సైతం త్వరితగతిన ధాన్యాన్ని దించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు 7,8 లారీలు మాత్రమే ఏర్పాటు చేయగా, ఇంకా ఎక్కువ మొత్తంలో లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు ఉన్నారు.

# గండి మైసమ్మ చౌరస్తాలో ఘనంగా మేడే..

## కార్మికుల హక్కులను కాపాడాలంటే దోపిడి పాలనను అంతం చేయాలి..

## దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి గండి మైసమ్మ చౌరస్తాలో సి ఐ టి యు ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి.మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని దినాల కోసం కార్మికుల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది మే 1.1 886 న వేలాది కార్మికులు సమ్మెలు ర్యాలీతో నిల్వదించారు ఆ సందర్భంలో పోలీసులు జరిపిన కాల్పులు వేలాది మంది కార్మికులు చనిపోయారని రక్తము ఏరులై పారగా అందులో నుండి ఎర్రజెండా ఉద్యమించిందని ఆయన అన్నారు. కార్మికు అండా ఎర్రజెండా, ఎర్రజెండా ద్వారా ప్రజా పోరాటాలు చేసి హక్కులు.సాధించుకున్నారన్నారు.139వ మే దేను అమరవీరుల స్ఫూర్తితో జరుపుకుంటూ వారు చేసిన త్యాగ ఫలితాలు ఈరోజు కార్మికుల అండగా ఉంటుందన్నారు. ఏకమై హక్కుల



కోసం ప్రభుత్వాల మీద ప్రజా పోరాటాలు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికుల హక్కులను కాపాడాలంటే దోపిడి పాలనను అంతం చేయాలి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. కార్మికులు ఆనాడు 18 గంటల పని విధానాన్ని తగ్గించాలని కార్మికుల మధ్య పెట్టుబడిదారీల మధ్య సుదీర్ఘ పోరాటంలో వేలాది మంది అమరులైనారన్నారు. బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్లు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని పిఎఫ్ఐ ఈఎస్ఐ గ్రాటివిటీ బోనస్ పెన్షన్ చట్టాలు అమలు చేయాలి కార్మికులను పర్మినెంట్ చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు మరణానికి 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా, 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ కోసం బ్యాంకులు విలీనం చేయాలని, మున్సిపాలిటీ లో పని చేస్తున్న పారిశుధ్యం కార్మికులకు పర్మినెంట్ చేసి 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని కార్మికులు ఇంకా అనేక డిమాండ్స్ సాధించుకొనుటకు ప్రపంచ కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి మనమందరం కలిసి ప్రజా పోరాటాలు చేసి సాధించుకోవాలన్నారు నేటికీ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్నచూపు చేస్తూనే ఉందన్నారు ఈ నెల 20న కేంద్ర ప్రభుత్వ విధానాల మీద అన్ని కార్మిక సంఘాలు బందుకు పిలుపు ఇచ్చారు. మనందరం కలిసి కలిసి కేంద్ర ప్రభుత్వం కన్నులు తెరిచే విధంగా అన్ని వర్గాల ప్రజలు బందుకు సహకరించాలన్నారు.ఈ.కార్యక్రమంలో సిఐటియు దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి ఏ ఐ టి యు.సి నాయకులు బిక్షపతి ఇందారపు ఎల్లయ్య అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సిఐటియు నాయకులు వీరమల్లు సిపిఐ నాయకులు అంజయ్య భవన నిర్మాణం సంఘం నాయకులు. మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ.సూరి.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మానవాళికి దోపిడీ నుండి విముక్తి కలిగించేది ఎర్రజెండా పోరాటాలే. దేశానికి ప్రత్యామ్నాయం సోషలిజమే

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపు.

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



ప్రపంచ మానవాళికి దోపిడి నుండి విముక్తి మార్గం కలిగించేది ఎర్రజెండా పోరాటాలె అని కార్మికులు, కర్షకులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఈరోజు మేడే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో అమె ఎర్రజెండా ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి అమలవుతున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల గా మార్చి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటుందని అన్నారు. దేశంలో అమలవుతున్న రాజ్యాంగ వ్యతిరేకవిధానాలకు వామపక్షమార్గాలేప్రత్యామ్నాయమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య సామ్యవాద విలువలకు తిలోదకాలు ఇచ్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ దేశంలోని మేధావులుఅభ్యుదయవాదులు ప్రశ్నించే శక్తులు జర్నలిస్టుల పైన హత్యలు దాడులు దౌర్జన్యాలు చేస్తుందని తెలిపారు. ప్రశ్నించే శక్తులను అంతమందిస్తూ కొంతమంది మత ఉన్మాదాన్ని ప్రేరేపిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు పెంచి పోషిస్తున్నారని అన్నారు. కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని అన్నారు మేడే స్ఫూర్తితో రాబోయే కాలంలో పెరుగుతున్న ధరలు నిరుద్యోగం ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం ఐక్యంగా పోరాటబాటకొనసాగించాలనిపిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగం రక్షించబడాలన్నప్రజాస్వామ్యంమనగలగాలన్న పౌరుల హక్కులు కాపాడాలన్న దేశానికి ప్రత్యామ్నాయం వామపక్ష రాజకీయాలు తప్ప మరేవి లేదనిపిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ సామాన్య ప్రజలకు కూడా రక్షణ లేకుండా పరిపాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా పోరాటాల్లోకి ప్రజలు విస్తృతంగా రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశా అంగన్వాడి వంటి స్కీం వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని అన్నారు జిల్లాలోని కార్మిక సోదరులకు సిపిఎం పార్టీతరఫునమేడేశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోభారీర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న ఏలూగురి గోవిందువీరబోయిన రవి, మద్దెలజ్యోతి,నాయకులు మామిడి సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అప్పన్న హస్తం టివిటి ఫౌండేషన్

## చిన్నారి వైద్యానికి రూ. 10వేలు చేయూత





**అక్షిత న్యూస్,వేములపల్లి:**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి టివిటి ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించి రూ. 10వేలు నగదు ఆర్థిక సహాయం అంద జేయడం జరిగింది.వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తక్కెళ్ళపెల్లి సురేష్ కూతురు బుధవారం గ్రామంలో రోడ్డు దాటుతుండగా సూర్యాపేట నుండి మిర్యాలగూడకు అతివేగం, అజాగ్రత్తతో వెళు న్న కారు చిన్నారిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారిని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.స్థానిక టివిటి ఫౌండేషన్ సభ్యుల ద్వారా సమాచారంతెలుసుకున్న టివిటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, శ్రీశ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించి చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం రూ.10,000 నగదు ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్,గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ -ప్రవీణ్, ఉప సర్పంచ్ కోల సైదులు, మెరుగు జానీ,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోల సైదులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, ఆవిరెండ్ల సతీష్, మెరుగు సురేష్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడాలి

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి.

**పాలకీడు అక్షిత ప్రతినిధి.**

గురువారం పాలకీడు మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం సిఐటియు సిపిఎం జెండాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ... అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం అమలు చేయాలని కార్మిక లోకం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే,పాలకవర్గం విచక్షణారహితంగా కార్మికులపై కాల్పులు జరిగిందని, ఆ కాల్పుల్లో మరణించిన కార్మికులు చిందించిన రక్తంతో ఏర్పడినదే ఎర్రజెండా అని అది నేటికీ స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు.ఆ పోరాట స్ఫూర్తితో మనదేశంలో అనేక పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు వచ్చాయని, వాటిని అధికారులను బిజెపి రద్దుచేసి నాలుగు రకాల లేబర్ కోడ్ బిల్లులు తీసుకొచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ,ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ, రైతాంగం వ్యవసాయ కూలీలు, కార్మికులు, యువజనులు, విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వాటి పరిష్కారానికి చొరవ చూపకుండా మతం, కులం పేరిట రెచ్చగొడుతూ,ప్రజల మధ్య ఐక్యతను లేకుండా చేస్తూ వారు పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సిపిఎం,సిఐటియు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న దాంట్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, రైతు సంఘ నాయకులు ఎర్రెడ్ల మల్లారెడ్డి,వడ్డే సైదయ్య,మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య,మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి,ఆర్లపూడి వీరభద్రం,డివైఎఫ్ఐ నాయకులు నన్నెపంగా రమేష్,సిఐటియు నాయకులు భవన నిర్మాణ సంఘం నాయకులు వేముల రామయ్య,నాగరాజు, గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు వెంకటి మరియు వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల కులగణన పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

**డిండి /అక్షిత ప్రతినిధి :**



బీసీలకు జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల బిజెపి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టీ.కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు.రానున్న జనాభా లెక్కల్లో భాగంగా కులగణనను చేపట్టాలని రాజకీయ వ్యవహారాలపై కేంద్ర క్యాబినెట్ కమిటీ ఆమోదించినట్టు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం బీసీలకు ఒక తీపి కబురని ఆయన అన్నారు.ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న వర్గాలకు సామాజిక, ఆర్థిక స్థితిగతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు సమగ్ర అభివృద్ధి కోసం లక్ష్యమైన విధానాలను రూపొందించేందుకు ఇదొక సరైన నిర్ణయమని ఇంత గొప్ప,నిర్ణయం తీసుకున్నటువంటి మోదీకి ధన్యవాదాలు తెలిపారు.యావత్ దేశ వ్యాప్తంగా ఇప్పటికే అనేక కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎస్సీ ఎస్టీ తెలిపారు.

# దేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయి..

## బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్.నియోజక వర్గంలోమేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వసుధ ఫార్మా, ఆంధ్ర పాలిమర్స్ పరిశ్రమలలో నిర్వహించిన వేడుకలకు కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక విభాగం జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.దేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయని, కార్మికుల ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు.








### ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు నిర్వహించిన వేడుకల్లో యూనియన్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు డి.అశోక్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసంజిత్ మండల్, జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ పాల్గొని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.

### వసుధ ఫార్మా యూనిట్ -1 లో..

వసుధ ఫార్మా యూనిట్ -1 లో నిర్వహించిన మే వేడుకల్లో కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మోహన్ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్, ట్రెజరర్ సత్యనారాయణ రాజు లు పాల్గొని ముఖ్య అతిథులను సత్కరించారు.ఆంధ్ర పాలిమర్స్ లో.ఆంధ్రా పాలిమర్స్ నందు నిర్వహించిన మే వేడుకల్లో యూనియన్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై యూనియన్ కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి డి.రసూల్, ఉపాధ్యక్షులు డిఎంసి రమేష్, జాయింట్ సెక్రటరీ పి.రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగ రావు, ట్రెజరర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యేసు, నదీమ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు...

# సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**దేవరకొండ/అక్షిత ప్రతినిధి :**

దేశంలో ప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం నుండి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదాం అని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య అన్నారు.గురువారం దేవరకొండ మండల కేంద్రంలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో ఎర్ర జెండా ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.మార్కెట్ యార్డ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు బారి ర్యాలీ నిర్వహించి అనంతరం సెంటర్లో సభ నిర్వహించారు ఈ సందర్భంగా నల్ల వెంకటయ్య మాట్లాడుతూ అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దుయ్యే వరకు పోరాడి



వేలది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసుకున్న రోజు మే1 మేడే దినోత్సవం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సిఐటియు సిపిఎం నిరంతరం కర్మిక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని భూమి బుక్తీ విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు.హమాలి అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆశ అంగన్వాడి స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని విఓఎ మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు ఓ యాదగిరి,బిజిలి లింగయ్య, ఎండి రహీం,నల్ల శీను,రామావత్ జోహార్, లాల్, బుద్రయ, లాలయ్య, రామావత్ బోడియా, అంకురి నరసింహ, కన్వర్సింగ్ లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

## -అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బుక్క సత్యనారాయణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**





వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కవి సమ్మేళనం టీఎస్ ఆర్టీసీ బస్సు డిపో దగ్గర వెంకట తులసి టవర్స్ ఖమ్మంలో ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ సభాధ్యక్షులుగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా నాయకురాలు పి ఝాన్సీ మే డే విశిష్టత గురించి ఏ దేశ అభివృద్ధికైనా శ్రామికులే పట్టు గో మలు, ఆర్థిక రంగానికి వెన్నుముక లాంటివారు.నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం కార్మిక సోదర సోదరీమణుల ందరికీ మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మేడే విశిష్టత గురించి సవివరంగా సభలో తెలిపారు.ఈ సభలో ప్రముఖ రచయిత కవి ప్రజా సేవకుడు కే దేవేంద్రకి నంది బీమ్ పురస్కారాలు పొందినందుకు ఈ సభలో వారిని ఘనంగా సత్కరించుకోవడం జరిగినది. వారు నేడు మే డే సందర్భంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అందుకే కార్మికులంతా ఐక్యంగా పోరాడి మన హక్కు లను సాధించుకోవాలని సభలో మేడే విశిష్టత గురించి వివరంగా చెప్పారు. మేడే దినోత్సవం మేడే ప్రతి సంవత్సరం మే 1వ తేదీన జరుపుకునే స్మారక దినం ప్రజా సెలవు దినం చాలా దేశాల్లో మే దినం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి. మే డే ఒక చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగో లో ఉన్న కొంత మంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికి కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగును అందించారు.ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయి.ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాడటం చివరకు ప్రాణాలు సైతం త్రుణప్రాయంగా త్యదించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని ఎనిమిది గంటలు విశ్రాంతి ఇంకా ఎనిమిది గంటలు రీ క్రియేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారాని వికాస వేదిక సాహిత్య సంస్థ గౌరవ అధ్యక్షులు బుక్క సత్యనారాయణ ఈ సభలో వివరంగా చెప్పారు. సభాధ్యక్షుడు లెనిన్ శ్రీనివాస్ పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంతవరకు శ్రమ దోపిడీ ఎక్కువ పని చేయు ఎంచుకోవడం సర్వసాధారణం. వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లేనని శ్రీనివాస్ చెప్పారు.ఈ సభలో ప్రధాన వక్తలుగా ప్రముఖ కవి రచయిత ఎనగందుల దేవయ్య మహబూబాబాద్ జిల్లా వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్షులు కొంపెల్లి రామయ్య అష్టావధాన పండితుడు రామడుగు నరసింహాచార్యులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆంగోత్ జయ వాసు ఉపాధ్యక్షులు యనమనగండ్ల రాజేందర్ వారి సతీమణి సీనియర్ కవి రచయిత హలవత్ శీతల నాయక్ ములక సురేష్ ములకలపల్లి సంగమేశ్వర రావు కొత్తపల్లి కృష్ణారావు గరిడేపల్లి శోభనాద్రి నల్ల కృష్ణమూర్తి మందుల వీరభద్రం చిలకాబత్తిని వీరబాబు కొత్త శంకర్ రెడ్డి గోవిందు తదితరులు పాల్గొనగా ఈ సభలో వికాస వేదిక ఈరోజే సందర్భంగా ఘనంగా సత్కరించారు.

# ఘనంగా మేడే

**మిర్యాలగూడ, మే 1 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయిద్ మాట్లాడుతూ కార్మికు అండా ఎర్రజెండా, ఎర్రజెండా ద్వారా ప్రజా పోరాటాలు చేసి హక్కులు సాధించుకున్నారన్నారు.139వ మే డేను అమరవీరుల స్ఫూర్తితో జరుపుకుంటూ వారు చేసిన త్యాగ ఫలితాలు ఈరోజు కార్మికుల అండగా ఉంటుందన్నారు. ఏకమై హక్కుల కోసం ప్రభుత్వాల మీద ప్రజా పోరాటాలు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికుల హక్కులను కాపాడాలంటే దోపిడి పాలనను అంతం చేయాలి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. కార్మికులు ఆనాడు 18 గంటల పని విధానాన్ని తగ్గించాలని కార్మికుల మధ్య పెట్టుబడిదారీల మధ్య సుదీర్ఘ పోరాటంలో వేలాది మంది అమరులైనారన్నారు. బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్లు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని పిఎఫ్ఐ ఈఎస్ఐ గ్రాటివిటీ బోనస్ పెన్షన్ చట్టాలు అమలు చేయాలని హమాలీ, ఆటో, నాగయ్య ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర చట్టం చట్టాన్ని తేవాలని 30,000 సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు మరణానికి 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా, 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ కోసం బ్యాంకులు విలీనం చేయాలని, గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు పర్మినెంట్ చేసి 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని కార్మికులు ఇంకా అనేక డిమాండ్స్ సాధించుకొనుటకు ప్రపంచ కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి మనమందరం కలిసి ప్రజా పోరాటాలు చేసి సాధించుకోవాలన్నారు నేటికీ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్నచూపు చేస్తూనే ఉందన్నారు ఈ నెల 20న కేంద్ర ప్రభుత్వ విధానాల మీద అన్ని కార్మిక సంఘాలు బందుకు పిలుపు ఇచ్చారు. మనందరం కలిసి కలిసి కేంద్ర ప్రభుత్వం కన్నులు తెరిచే విధంగా అన్ని వర్గాల ప్రజలు బందుకు సహకరించాలన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, డిహెచ్పిఎస్ నాయకులు వల్లంపట్ల వెంకన్న మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ మహిళా సమాఖ్య నాయకులు ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ, ఎర్ర ప్రమీల, సులోచన, చలికంటి సైదమ్మ, మచ్చ శైలజ, చింతమల రాములు, ముత్తులింగం, ఎ. రాములు, లక్ష్మమ్మ, వెంకటమ్మ, మర్రి తిరుపతయ్య, మల్లమ్మ పాల్గొన్నారు.

## కార్మికుల పోరాటం శౌర్యానికి ప్రతీక మేడే

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కార్మికవర్గ అస్థిత్వానకి సాగిన వీరోచిన పోరాటాలు త్యాగాలతో పునీతమైన కార్మిక సమరాల శౌర్య పతకమే మేడే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. గురువారం నేలకొండపల్లి మండల కేంద్రము లోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా అరుణ పతాకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్మికవర్గం జరిపిన పోరాటాల ఫలితంగా దేశంలో 44 కార్మిక చట్టాలు రుపొందించబడ్డాయన్నారు. మేడే స్ఫూర్తి తో మరో పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ సీపీఐ మండల సహాయ కార్యదర్శిలు మారిశెట్టి వేంకటేశ్వరరావు పాల్తియా శ్రీనివాస్ రావు కౌన్సిల్ సభ్యులు రాయల మాధవరావు కాశబోయిన అయోధ్య పాలపాటి అశోక్ క్రిష్ణ చావా గణపతి వల్లలా కృష్ణ పొలంపల్లి నారాయణ గుగులోతు వేంకటేశ్వర్లు మేకల బాబు చేన్నబోయిన మల్లయ్య సత్తార్ పుల్లయ్య నేలకొండపల్లి హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు.అదే విధంగా సహాయ కార్యదర్శి లు మారిశేట్టి వేంకటేశ్వరరావు పాల్తియ శ్రీనివాస్ రావు కర్నాటి కృష్ణయ్య నగర్ లో మంగాపురం తండా లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అనుబంధ సంఘం అయిన బి ఆర్ టి యు ఆధ్వర్యంలో 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, బి ఆర్ టి యు జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ నయీమ్ జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1886 మే 1వ తారీఖునాడు అమెరికా నడిబొడ్డున చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న ర్యాలీ పై ఆనాటి ప్రభుత్వం పెట్టుబడి దారులతో కుమ్మక్కై నిర్ధాక్షిణ్యంగా కార్మికులపై విచక్షనా రహితంగా కాల్పులు జరిపించి రక్తపుటేరులు పారించారు. అయినా సరే కార్మికులు పనిగంటలు తగ్గించాలని ఉద్యమాన్ని ఉధృతి చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చి పనిగంటలు తగ్గించారు. దినోత్సవంగా జరుపుకుంటున్నాయని వారన్నారు

## మృతురాలి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే వేముల

### - రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేత

### - విరాళాలు సేకరించి ఆర్థికంగా ఆదుకున్న గ్రామస్థులు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి నకిరేకల్ ఎమ్మెల్యే మానవత్వం చాటుకున్నారు. రామన్నపేట మండలం లోని కొత్తగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జవ్వాజి వెంకట లక్ష్మమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్న విషయం గ్రామంలో ఉన్నటువంటి నాయకులు శంబాల వెంకటేశం, చిల్లర కైలాసం, ఇతర సభ్యులు ద్వారా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి, పెద్ద మనసుతో ఆ కుటుంబానికి నేను అండగా ఉంటానని తక్షణమే రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం శంభాల వెంకటేశం ద్వారా అందించారు. ఇక మీదట ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం కి వెంకట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన యువకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని గ్రామంలో విరాళాలు సేకరించి రూ.22500/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ ఎదులాపురం నందు రాయల బుచ్చి రాములు (లేటు) కుమార్తె చిన్నారి రాయల సంజన(13) ఇటీవల యాక్సిడెంట్ కు గురై కాలు ఫ్రాక్చర్ అయి ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 2000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి టేకుమట్ల శ్రీను మధు సిద్దు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం..

## మేడే సందర్భంగా యం సి పి ఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్

## లిఅఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఎ ఐ సి టి యు రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మేడే సందర్భంగామియాపూర్ ప్రాంతంలో ఎం ఎ నగర్, స్టాలిన్ నగర్, నడిగడ్డ తాండ, ఓంకార్ నగర్, పిఎన్ నగర్ టిఎన్ నగర్ మియాపూర్ విలేజ్, కాలనీలో పార్టీ జెండా లను యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన పార్టీ జెండా లను ఆవిష్కరించడం జరిగింది.

అనంతరం యం సి పి ఐ (యు), గ్రేటర్ కార్యదర్శి వైదమ్ శెట్టి రమేష్,అఖిల భారత కార్మికుల సంఘాల కేంద్రం( ఎ ఐ సి టి యు)రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడాడుతూ ? నేడు కూడా ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు,ఉద్యోగ వర్గాలు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను, చట్టాలను కాలరాసేందుకు అవసరమైన విధానాలను పాటిస్తూ కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత పని గంటల సమయాలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. అనేక పెట్టుబడిదారీ దేశాలలోని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పేద మధ్యతరగతి వర్గాలు నిరసన ప్రదర్శనలు చెబుతున్నారు. కాబట్టి మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగం భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. %×%దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించ డానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్లో పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు.

మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు.మేడే కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి, ఎ.ఐ.సి టి యు గ్రేటర్ నాయకులు కర్ర దానయ్య, జి శివాని, పార్టీ డివిజన్ నాయకులు, డి మధుసూదన్, ఎండి సుల్తానా బేగం, జి లలిత, డి నరసింహ, రజియా బేగం, రాములు, కే రాజు, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, ఇసాక్, శ్రీనివాస్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా గడపండి

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీస్ అధికారులు పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలంగా పనిచేసి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్.ఐలు యుగేందర్, రాజశేఖర్ రెడ్డి, 0కృష్ణారావు, ఎలీషా, ఏ.ఎస్. ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ రాం రెడ్డి వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని “ పదవి విరమణ చేసిన పూర్తి సహాయ సహాయకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏసీపీలు సురేంద్ర, నాగయ్య, అంతయ్య, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, సతీష్,శ్రీధర్, ఏ.ఓ రామకృష్ణ స్వామి, ఆర్.ఎస్.ఐ శ్రావణ్ కుమార్ తో పాటు పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షకులందరికీ మేడే శుభాకాంక్షలు

## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ కార్మిక, కర్షక లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. చెమట చుక్క చిందించి కార్మిక లోకం చేసే కష్టం సమాజానికి ఇందనం లాంటిదని అన్నారు, కార్మికుల శ్రమతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, దేశ నిర్మాణంలో వారి త్యాగం అమూల్యమని పేర్కొన్నారు. కార్మికుల శ్రమ,పట్టుదల, అంకిత భావాన్ని స్మరిస్తూ వారికి అభినందనలు తెలియజేశారు.



# సూర్యాపేటలో హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థ ప్రార్థన సమావేశం

## అల్లం ప్రభాకర్ రెడ్డి టి. పి. సి. సి రాష్ట్ర అధికార ప్రతినిధి

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

గురువారం సూర్యాపేట పట్టణ కేంద్రం శాంతినగర్ నందు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్ధ ప్రత్యేక ప్రార్ధన సమావేశం ఘనగా నిర్వహించి వెయ్యి మంది కి అన్నా దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య ప్రసంగికులు బిషప్ జాషువా మండపల్లి హైదరాబాద్,అల్లం ప్రభాకర్ రెడ్డి టి. పి. సి. సి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏ. ఐ. సి. సి జాతీయ అధ్యక్షులు రెవ. జాన్ బెన్నీ లింగం, సి. సి. టి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోకల అశోక్,యు. ఐసీ. జె ఏ సి జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్ లు పాల్గొని ప్రశాంగించారు,వారు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని సంతాపం తెలుపుతూ మంచి వక్తను సమాజం కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కె. వి. పి. యస్ జిల్లా అధ్యక్షులు కోట గోపి, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ గడ్డం డేవిడ్ రాజు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, కోదాడ అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా, తుంగతుర్తి అధ్యక్షులు రెవ. బాకీ పరంజ్యోతి, హుజూర్నగర్ చైర్మన్ రెవ. తలకప్పల సుధాకర్, రెవ. బాబు రావు, రెవ. ధరవత్ లాకునాయక్, బ్రదర్ బొజ్జ ప్రశాంత్,రెవ. ఎర్పుల క్రిస్టోఫర్, సుందర్ రావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘనంగా 139 వ మేడే

## అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్




**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల పట్టణ మరియు మండల వ్యాప్తంగా 139 వ. ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకున్న సందర్భంగా %జూ×% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేరేడుచర్ల మండలంలోని అన్ని అనుబంధ సంఘాల కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను వాడ వాడాలా, గ్రామ గ్రామాన జండాలని ఎగరవేయ డం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి, శ్రమ దోపిడీ నుండి శాశ్వతంగా విముక్తి కావాలన్నా, కార్మికుల లక్ష్యాన్ని పునరుద్ఘటించే రోజే మేడే అని అన్నారు. రోజుకు 8 గంటల పని దినం కోసం 1880 నుండి సాగిన పోరాటం, 1886 మే 1న చికాగో.నగరంలో జరిగిన మహత్తర ప్రదర్శనలో యాజమాన్య గుండాలు జరిపిన కాల్పుల్లోచనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన బట్టలే ఎర్రజెండాలై నేటికీ ప్రతి మేడే రోజున ఎగరవేస్తున్నామని అన్నారు. మండలంలోని సంఘటిత,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ తమ హక్కుల కై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం,జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమ్మరాజు వెంకట్, సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్,ముత్యాల భాస్కర్, ముళ్ళ జానయ్య,గొట్టే నాగయ్య, బత్తుల శ్రీనివాస్, శీలం రాంబాబు పాల్గొన్నారు.

# వంటిపులి గోపయ్య అన్నపూర్ణమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం.....




**కోదాడ అక్షిత ప్రతినిధి**

మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వంటిపులి గోపయ్య అన్నపూర్ణ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని మార్కెట్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మండుటెండలో వెళ్లే బాటసారులకు గోపయ్య అన్నపూర్ణమ్మల కుమారుడు వంటిపులి వెంకటేష్ తో కలిసి తాగునీటిని అందించి మాట్లాడారు. వేసవిలో పాదచారులు, వాహనదారులు వివిధ గ్రామాల నుండి వచ్చే వారికి దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎంతో ఖర్చుపెట్టి ఎవరూ చేయని విధంగా ఏడు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి వంటి పులి గోపయ్య అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వంటిపులి ప్రేమ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో కంపాటి శ్రీను, కాంపాటి పుల్లయ్య సంజీవ్ తదితరులు పాల్గొన్నారు........

# శ్రామికుల మహా పర్వదినం మే డే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గురువారం ఎస్సార్ భవన్ దేశాయిపేట లో ట్యానరీ,లేదర్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తూరి యాకేందర్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను జాతీయ కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ జన్ను జకర్యా హాజరై జెండాను ఎగురావేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మే 1వ తేదీని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికలు చేసే పనిని అభినందించడం, గౌరవించడం దీని ఉద్దేశ్యం. 19వ శతాబ్దంలో కార్మికులు ఎదుర్కొన్న తీవ్రమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల జ్ఞాపకార్థంగా ఈ రోజును జరుపుకుంటారు. అప్పట్లో కార్మికులు రోజుకు 12 గంటలకు పైనే పని చేయాల్సి వచ్చేది.. తక్కువ జీతాలు, వర్క్ ప్లేస్ లో కనీస సౌకర్యాలు కూడా ఉండేవి కావు. ఈ పరిస్థితులు మార్చడానికి కార్మికులు సమ్మెలు, నిరసనలు చేపట్టారు. 8 గంటల వర్క్ డే కోసం కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేశారనీ. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై పెద్ద బాంబు దాడి జరిగిందనీ ఈ సంఘటనలో అనేకమంది మరణించారనీ. చాలామంది గాయపడ్డారనీ అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు అట్టేపెల్లి రాజయ్య, జన్ను సుశీరాజు, యం డి. అఫ్రోజ్, తాళ్ళ అశోక్,గిన్నారం నారాయణ, జె ఇ ప్రసాద్,గిన్నారం రవి,జన్ను సుధాకర్, సునిల్ పాల్గొన్నారు



# ఎం సిపి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ..

**సంగారెడ్డి అక్షిత ప్రతినిధి..**

ప్రపంచ కార్మికుల పర్వదిన సందర్భంగా మే డే జెండావిష్కరణ ఎంసిపి ఐ యు సంగారెడ్డిజిల్లా సిర్గాపూర్ మండల్ ఖాజాపూర్ గ్రామంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ఎర్రజెండాను ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా ఎం.సి.పి ఐ.యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ. తుకారాం నాయక్ ఎం సి పి ఐ యు డివిజన్ నాయకులు కుమార్. మాట్లాడుతూ 1886లో చికాగో నగరం లో కార్మికులు హక్కుల సాధన కోసం తుపాకీ గుండ్లకు ఎదురేగిన కార్మికులు ఎక్కిన నాయకులు ఆనాడు సాధించుకున్న హక్కుల రక్షణ కోసం ఈనాడు మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు కార్మికులంతా బానిసలై యంత్రాలలో యంత్రాలై యంత్రాలకు కందనై ఆవిరై చితికిపోయిన వారే 17 18 20 గంటలు గడియారం ముళ్ళు లాగా తిరిగి తిరిగి అలసిపోయి కార్మికులు 8 గంటల పని దినాల కోసం తమ కార్మికులు పోలీస్ కాల్పుల్లో చనిపోయిన కార్మికుల రక్తం నుండి పుట్టిందే ఎర్రజెండా అన్నారు 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎర్రజెండా అన్నారు 19వ శతాబ్దంలో వచ్చిన పారిశ్రామిక విప్లవం కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఏర్పడి కార్మికుల అవసరం ఏర్పడిందన్నారు దీంతో పెట్టుబడిదారులు కార్మికులతో రోజుకు 16 నుంచి 20గంటలు పనిచేయించే వాళ్ళని అన్నారు పనిచేసే కర్మకారాలలో సరైన సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు దీంతో కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన శ్రమను మరవడానికి కాస్త విశ్రాంతి తీసుకున్న దిక్కర నేరం కింద జరిమానా విధించేవారని అన్నారు నేపథ్యంలో కార్మికులలో తిరుగుబాటు మొదలై కార్మిక సంఘాల నిర్మాణం ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు తగ్గించాలని న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని కర్మాగారాల్లో కనీస వసతులు కల్పించాలని తగినంత విశ్రాంతిని ఇవ్వాలని కోరుతూ కార్మిక వర్గం విప్లవ శంఖం పూరించిందన్నారు ఈ పోరాటంలో ఎంతోమంది కార్మికులు మరణించినారని తమ హక్కులను సాధించుకున్నారని వారి స్ఫూర్తి కి గుర్తుగా జరుపుకునేదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే అన్నారు 1886లో చికాకు కార్మికులు తమ



విలువైన నెత్తురును పారించి 8 గంటల పని దినాల హక్కులను సాధించాలని 137 సంవత్సరాల క్రితం సాధించుకున్న హక్కు నిత్యం ఉల్లంఘనలకు గురై నేడు పబ్లిక్ ప్రైవేట్ రంగ సంస్థలు ఇంకా అదనపు విలువను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు మే 9వ తేదీన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి 17వ వర్ధంతి సభను జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు. బన్సీలాల్. చందర్. లక్ష్మణ్ నాయక్. నారాయణ. సాయిలు. మోహన్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ సప్లై వర్కర్స్ సేవలు మరువలేనివి

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నిత్యం నీటి సరఫరా చేస్తున్న వాటర్ సప్లై వర్కర్స్ సిబ్బందిసేవలుమరువలేనివని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వేసవికాలంలో కూడ సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డులలో నీటి కొరత రాకుండా సమన్వయం చేసుకుని, నీటి ట్యాంక్ లను నింపుతూ, ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది కి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలోని వాటర్ వర్క్స్ కార్యాలయం నందు జరిగిన మేడే వేడుకలలో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఐఎన్ టియుసి జెండాను ఎగురవేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చెరకు వేణు, కార్యదర్శి గుండా నాగరాజు, కోశాధికారి పటాని శ్రీనివాస్, సయ్యద్ సమి, దుబాయ్ శ్రీను, సురేందర్ రాజు, సంద్రబోయిన వెంకన్న, నిరంజన్ రెడ్డి, వేణు, అర్వపల్లి, నాగమణి, సోమమ్మ, ఝాన్సి, శాంత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి అనుబంధం) జిల్లా అధ్యక్షులు యాతాకుల మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్మికులందరికీ మే డే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, మాజీ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, నాయకులు ముస్తఫా మేకపోతుల సత్యనారాయణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అరుణ, సునీత, లక్ష్మి, ఏ అరుణ, రాణి ఆశాబి ,లలిత, కళమ్మ తదితరులు ఉన్నారు.

# ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా పిసిసి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మే ఒకటో తారీఖున ఐ ఎన్ టి సి శేరిలింగంపల్లి ప్రెసిడెంట్ బాబు గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి రాచమల్ల కృష్ణ పటేల్ గౌడ్ మియాపూర్ బాచుపల్లి ఎక్స్ రోడ్ ఆటో స్టాండ్ వద్ద ఐ ఎన్ టి సి జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు, కార్మికుల పాల్గొన్నారు.




# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మేడే

## మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**



దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే 1) పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు,మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్సీ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం, తమ కుటుంబం కోసం కార్మికులు సాధించిన విజయాలు సహకారం మరిచిపోలేనిదని అన్నారు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని తెలిపారు. అంతకుముందు మంత్రి. కలెక్టర్ తో కలసి మార్కెట్ కలియతిరిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కూరగాయల వ్యాపారులను ఆడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించారు.

# కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి

## మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.సబిత పిలుపు

## హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ శిరీషా

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చట్టాలపై సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్స్ సివిల్ జడ్జ్, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి.సబితా, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఎస్.సిరీషాలు పాల్గొని మాట్లాడుతూ శ్రమయే సమాజానికి మూలమని కార్మికులకు సరైన సౌకర్యాలు అందించే విధంగా యజమాన్యం చూడాలని, కార్మికులు 1886లో పోరాడి సాధించుకున్న హక్కులను వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారం కాకపోతే మండల లీగల్ సర్వీస్ కామిటి జోక్యం తీసుకొని సమస్యలు పరిష్కరిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షులు యాదయ్య, లీగలైడ్ కౌన్సిల్ మామిడి వెంకటరెడ్డి, బి.అశోక్ కుమార్, బి.డేవిడ్, దినేష్ కుమార్, ఎన్.స్వామి, దంతూరి సత్తయ్య, రమేష్, గడ్డం నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.సోములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలం జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, కోర్టు పోలీసు సిబ్బంది, భవన నిర్మాణ గ్రామపంచాయతీ, ఇతర కార్మికులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల దినోత్సవం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ కార్మికుల జే ఏ సీ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ముఖ్య అతిథిగా ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న, సి ఐ టి యు నాయకుడు కడం లింగయ్య, మరియు మున్సిపల్ కార్మిక జేఏసీ కమిటీ అధ్యక్షుడు కందుకూరి సుధాకర్, గిలకత్తుల సంపత్, బెల్లి యాదగిరి, మద్దెల మహేష్, నిర్మల, ఎల్లమ్మ, బిల్ కలెక్టర్లు గిలకత్తుల భాగ్యలక్ష్మి, పాండు సోమల్లు, ఉమేష్, పరశురాములు, శానిటేషన్ వర్కర్స్ పాల్గొన్నారు.

